

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 01 జూలై 2024 పేజీలు : 04


# సామాజిక భద్రత పింఛన్లు తీసుకొచ్చింది టిడిపినే



**- నేటి నుంచి ఇంటింటికీ పింఛన్ పంపిణీ - కార్యక్రమంలో ప్రతి కార్యకర్త, నాయకుడు పాల్గొనాలి**

**- ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్**

**కదిరి, జూన్ 30 ప్రభాతవార్త**

తెలుగు రాష్ట్రాల్లో సామాజిక భద్రత పింఛన్లు ప్రవేశ పెట్టింది తెలుగుదేశ పార్టీ అని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం తన నివాసంలో ఎమ్మెల్యే మీడియాదతో మాట్లాడుతూ.. ఎన్టీఆర్ హయాంలో 35 రూపాయల చొప్పున పింఛన్ పంపిణీ చేయడం ప్రారంభిస్తే అది క్రమంగా పెంచుకుంటూ రూ4వేలకు తీసుకెళ్లిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. గతంలో మొదట 35 ఉన్న పెన్షన్‌ను చంద్రబాబు రూ.75కు పెంచారని, దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి 2004 ఎన్నికల ప్రచారంలో 200 పెన్షన్ ఇస్తామని చెప్పి 25 మాత్రమే పెంచారని గుర్తు చేశారు. 2014లో బాబు ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేసిన రోజు పెన్షన్ రూ.1000కి పెంచి అవ్వాతాత, వికలాంగులకు ఇ ంటి పెద్దకొడుకుగా నిలిచారన్నారు. వెయ్యి నుంచి రూ.2వేలు చేసింది కూడా బాబే అన్నారు. ఐదేళ్లలో 10 రెట్లు పెంచి రికార్డు సృష్టించారన్నారు. ప్రస్తుతం 4వేల పెన్షన్ పంపిణీ చేయబోతున్నామని, ఈ ఏప్రిల్ నుంచి ఈ పెంపును వర్తింపజేస్తూ జులై మాసంలో ప్రతి పె న్షన్ దారునికి రూ.7వేలు ఇంటింటికి అందజేయడం జరుగుతుందన్నారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ప్రతి కార్యకర్త, నాయకులు పాల్గొనాలన్నారు.

**నేటి పింఛన్ల పంపిణీ షెడ్యూల్ వివరాలు**

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వృద్దులకు, వికలాంగులకు, వికలాంగులకు ఇతర లబ్దిదారులకు పెంచిన పింఛన్లను నేటి నుంచి ఇంటింటికీ వెళ్లి ఎమ్మెల్యే చేతులు మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే కార్యాలయం నుంచి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలు సోమవారం ఉదయం 6 గంటలకు కదిరి మున్సిపాలిటీ కార్యాలయం ఎదురుగా ఉన్న తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహ్యానికి పూలమాలలు వేసి అనంతరం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొంటాం న్నారు. 6:15 గంటలకు శ్రీమత్‌ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి తిరువీధులోల పెన్షన్ల పంపిణీ, 6:45కు తలుపుల మండల కేంద్రం, 7:00 గంటలకు తలుపుల మండలంలోని బట్రేపల్లి బస్టాఫ్, 7:45కు మున్సిపల్ పరిధిలోని కులాగుల, 8:15 కదిరి మున్సిపాలిటీలో మధ్యాహ్నం 12:00 నల్లచెరువు మండల కేంద్రం, 12:30కి తనకల్లు మండల కేంద్రం, 1:15కి కదిరి రూరల్ మండలం కుమ్మరవాండ్లపల్లి, మధ్యాహ్నం గాండ్లపెంట్ల మండల కేంద్రం, 3:00 గంటలకు నంబలపూలకుంట మండల కేంద్రంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పాల్గొంటారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలన్నారు.






# గుర్తుంచుకోండి.. నేడు ఉదయం 6 గంటలకు రూ.7వేలు పింఛన్





**- స్వయంగా అందించనున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు**

**కళ్యాణదుర్గం టౌన్, జూన్ 30 ప్రభాతవార్త**

ఎన్నికల హామీలో భాగంగా పెంచిన పింఛన్ సొమ్మును జులై 1వ తేదిన లబ్దిదారుల ఇంటి వద్దే పంపిణీ చేసేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. ఉదయం 6 గంటల నుంచే నగదు పంపిణీ చేయాలని, తొలిరోజే 90 శాతం పూర్తవ్వాలని ఆదేశించింది. నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. పింఛన్ సొమ్ముతోపాటు వాస్తవ పరిస్థితులను వివరిస్తూ సీఎం చంద్రబాబు సంతకంతో కూడిన లేఖను సైతం సచివాలయం సిబ్బంది అందించనున్నారు. సామాజిక పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు జులై 1వ తేదిన కళ్యాణదుర్గం మండలం గోళ్ల గ్రామంలో లాంఛనంగా ప్రారంభించనున్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు స్వయంగా పింఛన్ లబ్దిదారులకు నగదు అందించనున్నారు. ఉదయం 6 గంటలకే పింఛన్‌దారులకు పాత బకాయిలతో కలిపి మొత్తం 7 వేలు అందజేయనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు 65,18,496 మంది లబ్దిదారులకు 4,408 కోట్ల రూపాయలను పంపిణీ చే సేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు ఈ కార్యక్రమంలో స్వయంగా పాల్గొని లబ్దిదారులకు నగదు అందజేయాలని సీఎం చంద్రబాబు ఆదేశఇంచారు. సామాజిక పింఛను దారుల భద్రతను తమ ప్రభుత్వం బాధ్యతగా తీసుకుందని, వారి ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చడమే తక్షణ కర్తవ్యంగా భావించి ముందడుగు వేశామని ఎమ్మెల్యే తెలిపారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా జులై 1న 4,408 కోట్లను పింఛన్ల రూపంలో ప్రజలకు అందిస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. సంక్షేమ పాలకుడు, సామాజిక పింఛన్ విధానానికి ఆద్యుడు ఎన్టీఆర్ పేరుతో ఎన్టీఆర్ భరోసా పథకంగా సామాజిక భద్రత పింఛన్లు ఇ కపై ప్రజల ఇంటి వద్దే పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. లబ్దిదారుల ఇళ్ల వద్ద పింఛన్లు అందించేందుకు గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందితోపాటు ఇతర శాఖలకు చెందిన క్షేత్రస్థాయి ఉద్యోగులనం వినియోగించు కోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ ఇకారులకు సూచించిన విషయం విధితమే.

# రాజకీయ పార్టీలు ఎన్నికల వ్యయ ఖర్చుకు సంబంధించిన తుది అకౌంట్స్ సమర్పించాలి

***- ఎన్నికల కమీషన్ నియమాలు, నిబంధనలు అనుసరించాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్***




మాట్లాడుతున్న కలెక్టర్, అధికారులు

**అనంతపురం కలెక్టరేట్, జూన్ 30 ప్రభాతవార్త**

సాధారణ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు, రాజకీయ పార్టీలు వారి ఎన్నికల వ్యయ ఖర్చుకు సంబంధించిన తుది అకౌంట్స్ సమర్పించాలని పార్లమెంటరీ నియోజకవర్గంకు సంబంధించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు విలాస్ వి.షిండే పేర్కొన్నారు. ఆదివారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన అకౌంట్ రీ కన్సలేషన్ మీటింగ్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్‌తో కలిసి అనంతపురం పార్లమెంటరీ నియోజకవర్గంకు సంబంధించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు విలాస్ వి.షిండే, జిల్లాలోని రాయదుర్గం, ఉరవకొండ, గుంతకల్లు, తాడిపత్రి అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు నితిన్ అగర్వాల్, జిల్లాలోని అనంతపురం అర్బన్, రాప్తాడు, శింగనమల, కళ్యాణదుర్గం నియోజకవర్గాల ఎన్నికల వ్యయ పరిశీలకులు రాందాస్ టి.కాలే, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల వ్యయ పరిశీలకులు విలాస్ వి.షిండే మాట్లాడుతూ సాధారణ ఎన్నికలను జిల్లాలో విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందన్నారు. ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు వారి రికార్డులను, రిజిస్టర్‌లను అకౌంట్ బుక్‌లను డిఈఎంసికి సమర్పించాలన్నారు. జూలై 3వతేదీలోపు ఈ ప్రక్రియ పూర్తి కావాలన్నారు. ఎన్నికల కమీషన్ నియమాలు, నిబంధనలు అనుసరించాలన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, జిల్లా యంత్రాంగం ఎన్నికల్లో ఎంతో కష్టపడి పనిచేశారని అభినందించారు. ఎన్నికల వ్యయ పరిశీలకులు నితిన్ అగర్వాల్ మాట్లాడుతూ అభ్యర్థులు, రాజకీయ పార్టీలు మైంటైన్ చేసిన అకౌంట్స్ వివరాలు అందించాలన్నారు. ఏదైనా సందేహాలు వుంటే తమ దృష్టికి తీసుకరావాలన్నారు. ఎన్నికల పరిశీలకులు రాందాస్ టి.కాలే మాట్లాడుతూ ఎన్నికలు పూర్తయిన అనంతరం చేపట్టే అకౌంట్ రీ కన్సలేషన్‌పై అభ్యర్థులు, రాజకీయ పార్టీలు అవగాహన కలిగి వున్నారన్నారు. రిజిస్టర్లు, బ్యాంకు అకౌంట్స్ వివరాలు, స్టేట్‌మ్మెంట్స్ అన్ని వివరాలు సమర్పించాలన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ ఎన్నికల కౌంటింగ్ పూర్తయిన 30 రోజులలోపల అభ్యర్థులు అకౌంట్స్ ఫైనలైజ్ కావాల్సి వుందని, ఈ విషయమై అకౌంట్ రీ కన్సలేషన్ మీటింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. జూలై 11వతేదీలోపు అభ్యర్థులు రాజకీయ పార్టీల అకౌంట్స్ వివరాలు ఎన్నికల కమీషన్‌కు పంపించాల్సి వుందన్నారు. జిల్లాలో వచ్చే 3వతేదీలోపు తుది అకౌంట్ల వివరాలు ఫైనలేజ్ చేయాలన్నారు. ఈ నెల 30, జూలై 1,2 తేదీల్లో అన్ని రిపోర్టులను డిఈఎంసికి సమర్పించడం పూర్తి కావాలన్నారు. పరిమితికి మించి ఖర్చు చేసినా, లెక్కలను సరైన సమయంలో చూపకున్నా ఆ అభ్యర్థులపై అనర్హత వేటు పడడంతో పాటు తరువాత ఎన్నికల్లో పోటీ చేసే అర్హత కూడా కోల్పోతారని తెలిపారు. అభ్యర్థి నామినేషన్ నుండి ఎన్నికల ఫలితాల తేదీ వరకు ఖర్చు చేసిన వివరాలకు సంబంధించిన నివేదిక, ఎక్స్పెండిచర్ డీటెయిల్స్ షెడ్యూల్ 1 నుండి 11 వరకు అన్ని ఖర్చుల వివరాలు, బిల్లులు, ఓచర్లు, అఫడవిట్స్, బ్యాంకు పుస్తకాలు, ఎబిసి రిజిస్టర్ల సరిచూసుకుని అభ్యర్థి సంతకంతో జూలై 3వతేదీలోగా సమర్పించాలన్నారు. పరిశీలకులు అందరూ ఎన్నికల్లో చాలా కీలకమైన పాత్ర పోషించారని వారందరికి జిల్లా యంత్రాంగం తరుపున కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ సమావేశంలో డిసిఒ అరుణకుమారి, ఆర్డీఒలు జి.వెంకటేష్, వి.శ్రీనివాసులురెడ్డి, తాడిపత్రి ఆర్ఒ శిరీష, టూరిజం ఆర్డీ వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ రవికుమార్, జిల్లా ఎక్స్పెండిచర్ మానిటరింగ్ టీం అధికారులు, అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



హాజరైన అధికారులు, రాజకీయపార్టీల ప్రతినిధులు

# శిధిలావస్థలో ఉరవకొండ గ్రంథాలయ భవనాలు..!

**-పైకప్పు నుండి సిమెంట్ పెచ్చులూడి పాఠకులపై పడుతున్న దైన్యం**

**-కార్యరూపం దాల్చని గ్రంథాలయం నూతన భవనాల నిర్మాణం**

**-గ్రామ పంచాయతీ 8 సెంట్ల స్థలం ఇచ్చి వెనక్కు తీసుకున్న వైనం**



ఉరవకొండలోని గ్రంథాలయం







గ్రంథాలయం పైకప్పు పెచ్చులూడిపోయి శిథిలమైన దృశ్యాలు

**ఉరవకొండ, జూన్ 30 ప్రభాతవార్త**

నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలోని శాఖా గ్రంథాలయం భవనాలు శిధిలావస్థకు చేరుకున్నాయి. భవవం పైకప్పు బాగా దెబ్బతిని కాంక్రీట్ సిమెంటు పెచ్చులూడుతున్నాయి. అనేకమార్లు పైకప్పు పెచ్చులూడి పాఠకులపై పడిన ఘటనలు అనేకం ఉన్నాయి. గ్రంథాలయానికి నూతన సొంత భవనాలు నిర్మించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ పూనుకున్నా అది కార్యరూపం దాల్చలేదు. నూతన భవనాల నిర్మాణం కోసం ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ కొన్నేళ్ళ క్రితం స్థానిక సిండికేట్ బ్యాంకు సమీపంలో 8 సెంట్ల స్థలాన్ని కూడా కేటాయించగా ఆ స్థలాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ స్వాధీనం చేసుకొని భవన నిర్మాణాలు ప్రారంభించకపోవడంతో గ్రామ పంచాయతీ పంచాయతీరాజ్ చట్టంలోని నిబంధనల మేరకు గత కొంత కాలం క్రితం మరొకరి కేటాయించింది. గ్రామ పంచాయతీ ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకొని గ్రంథాలయం కోసం మరొక స్థలం కేటాయించి భవనం నిర్మించి ఇచ్చినా లేదా స్థలాన్ని కేటాయించినా జిల్లా గ్రంథాలయ సంస్థ ద్వారా భవనాన్ని నిర్మించుకోవడం జరుగుతుందని సంబంధిత శాఖ అధికారులు చెబుతున్నారు. అలా కాకుండా దాతలు ఎవరైనా గ్రంథాలయం కోసం భవనం నిర్మించి ఇచ్చినా భవనానికి దాతల పేరు పెడతామని అధికారులు అంటున్నారు. ఇప్పుడు గ్రంథాలయం నిర్వహిస్తున్న భవనం పూర్తిగా శిధిలమై గ్రంథాలయం మూతపడక ముందే ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు స్పందించాలని పాఠకులు కోరుతున్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమం చేపడుదాం

***- టిడిపి దౌర్జన్యాలను ఎండగడదాం - మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి***

**అనంతపురం సిటీ, జూన్ 30 ప్రభాతవార్త**

టిడిపి నేతల దౌర్జన్యాలను ఎండగట్టేందుకై ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమాన్ని చేపడదామని పార్టీ శ్రేణులకు మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. అనంతపురం నగరంలోని వైకాపా కార్యాలయంలో ఉరవకొండ నియోజకవర్గ పార్టీ ముఖ్య నేతలు, ప్రజా ప్రజాప్రతినిధుల సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. టిడిపి కూటమి అధికారం చేపట్టిన మరుసటి రోజు నుంచే ఉరవకొండలో టిడిపి గూండాలు విచ్చల విడిగా దాడులు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానంగా ప్రజలతో ఎన్నుకోబడిన ఉప సర్పంచులు, ఎంపిటిసిలను లక్ష్యంగా చేసుకుని మారణాయుధాలతో దాడులకు పాల్పడటమే కాకుండా ఇళ్లపై దాడులు చేస్తూ ఊర్లు విడిచిపెట్టి వెళ్లాలని లేదంటే చంపుతామని హెచ్చరిస్తున్నారని ఆరోపించారు. ప్రధానంగా మంత్రి పయ్యావుల కేశవ్ సొంత పంచాయితీ పరిధిలోని వై.రాంపురంలో టిడిపికి ఓటు వేయలేదని, పేదల నుంచి బాండ్లు రాయించుకుంటున్నారని ఆరోపించారు. టిడిపి పాలనలో ప్రజాస్వామ్యం మంటగలుస్తోందని, శాంతి భద్రతల సమస్య అధికంగా ఉందని నేరస్తులను వదిలిపెట్టి బాధితులపైనే కేసులు పెడుతుండటం, ఇప్పటికే అనేక మంది ఊళ్లు వదిలి పెట్టి వెళ్లిన కారణంగా కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వం ఎవరికీ ఎటువంటి హామీని చేసిన దాఖలాలు లేవని, పార్టీలకు అతీతంగా అన్ని వర్గాలకు సంక్షేమం, అభివృద్ధిని అందించడం జరిగిందన్నారు. నేడు అందుకు భిన్నంగా టిడిపి పాలనలో దౌర్జన్యాలు పెచ్చుమీరు తున్నాయని, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి దౌర్జన్యా లను ఆపకుంటే ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. ప్రతిఘటనల ద్వారా శాంతి భద్రతలను విఘాతం కలిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఉరవకొండ నియోజకవర్గంలో జరుగుతున్న దౌర్జన్యాలపై ఉరవకొండ ఆందోళన కార్యక్రమాలను త్వరలోనే చేపడుతామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, వైఎస్ఆర్ టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవి.రమణ, వైఎస్ఆర్ బిసి విభాగం జిల్లా అధ్యక్షులు వీరన్న, బెలుగుప్ప వైసీపీ కన్వీనర్ రామాంజిజనేయులు, ఉరవకొండ జడ్పిటిసి పార్వతమ్మతోపాటు పలువురు జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, మండల కన్వీనర్లు పార్టీ సీనియర్‌నేతలు హాజరయ్యారు.



పార్టీ నేతలతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి


**రెగ్యులర్ పంచాయితీలను నిర్లక్ష్యం చేస్తూ ఇంచార్జ్ పంచాయితీలకు పరిమితమైన కార్యదర్శులు**

**నేడు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేయనున్న ఎమ్మెల్యే**

**పింఛన్ పెంపు అభినందనీయం**

4 ➤

02ATP30_02ATP30.qxd 30-06-2024 PM 10:15 Page 1



## పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడులు

- దాదాపు లక్ష రూపాయలు, 20 బైకులు స్వాధీనం



పట్టుబడిన నిందితులతో పోలీసులు

**గుడిబండ, జూన్ 30 ప్రభాతవార్త**

గుడిబండ మండల పరిధిలోని సిసిగిరి గ్రామంలో పేకాట శిబిరంపై గుడిబండ పోలీసులు మెరుపు దాడులు చేశారు. ఈ సందర్భంగా మండలానికి చెందిన దాదాపు 30 మంది పేకాట ఆడుతున్నారన్న పక్కా సమాచారంతో పోలీసులు దాడులు నిర్వహించగా జూదరులు పారిపోవడానికి ప్రయత్నించారని అందులో పదిమందిని అదుపులోకి తీసుకుని మిగిలిన వారిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. అలాగే వారి వద్ద నుంచి లక్షా ఏడు వేల రూపాయలు నగదు, 20 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా సిఐ రాజకుమార్, ఎస్ఐ మునిప్రతాప్ గ్రామాలలో పర్యటించి మాట్లాడుతూ.. గ్రామాలలో ఎవరైనా మట్కా, జూదం తదితర ఎలాంటి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎఎస్ఐ చంద్రశేఖర్, హెడ్ కానిస్టేబుల్ ప్రకాస్, కానిస్టేబుల్స్ వెంకటేష్, రఫిక్ మహ్మద్, హరినాథ్, భాస్కర్, శివానంద, నరేష్, పాతన్న, హోంగార్డులు, జగన్నాథ్, చంద్ర రామప్ప తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మన్‌కీ బాత్‌లో పాల్గొన్న బిజెపి చంద్రశేఖర్



మన్‌కీ బాత్‌ను వీక్షిస్తున్న చంద్రశేఖర్

**మడకశిర జూన్ 30 ప్రభాతవార్త**

ప్రధానమంత్రి మన్‌కీ బాత్ 180 పోలింగ్ బూత్‌లో బిజెపి రాష్ట్ర కిసాన్‌మోర్చా రాయలసీమ జోనల్ ఇంఛార్జ్ ఎస్.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని బుళ్లసముద్రం గ్రామంలోని బూత్ అధ్యక్షులు కుమార్ ఇంటిలో నరేంద్రమోడీ మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు తీసుకొన్న తరువాత మొదటి మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బూత్ మెంబర్లు కుమార్, రాజన్న, రవీంద్ర పాల్గొన్నారు.

## నేడు మండలంలో ఫించన్ల పంపిణీ



మండల కన్వీనర్ గణేష్

**అమరాపురం, జూన్ 30 ప్రభాతవార్త**

అమరాపురం మండలంలో సోమవారం ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మడకశిర నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి పాల్గొంటారని అమరాపురం మండల కన్వీనర్ గణేష్ తెలిపారు. హేమావతి, కెంకెర, కాచికుంట, మద్దనకుంట, అమరాపురం, హాలుకూరు. ఆలదపల్లి, బసవనపల్లి, తదితర గ్రామాల్లో ఫించన్లను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కావునా స్థానిక నాయకులు, కార్యకర్తలు, బిజెపి, జనసేన నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- మండల తెలుగుదేశం నాయకులు

**అగళి, జూన్ 30 ప్రభాతవార్త**

సోమవారం ఉదయం 6 గంటలకు మడకశిరలోని శివాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేరు మీద అర్చన, ప్రత్యేక పూజా కార్యక్రమాలు అనంతరం మడకశిర తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి, ఎమ్మెల్యే ఎంఎస్.రాజు కింద కనబర్చిన షెడ్యూల్ ప్రకారం పంపిణీ చేస్తారని మండల తెలుగుదేశ ంపార్టీ నాయకులు జడ్పిటిసి ఉమేష్, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, కన్వీనర్ కుమారస్వామి, నాయకులు రవికుమార్, రాజన్న తదితరులు తెలిపారు. ఉదయం 9:45 గంటలకు జంగమరపల్లిలో పెన్షన్ పంపిణీ ప్రారంభిస్తారని, 10 గంటలకు అగళి, 10:15 గంటలకు నర్సాంబూది, 10:30కు మధూడి పంచాయితీలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనున్నారు. కావున మండలంలోని జనసేన, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జ్‌లు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజాఫిర్యాదుల పరిష్కారవేదిక కార్యక్రమం

- ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి కలెక్టర్ అరుణ్‌బాబు.

**శ్రీసత్యసాయి జిల్లా జూన్ 30 ప్రభాతవార్త ప్రతినిధి.**

సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ మందిరంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక(గ్రివెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులకు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యలను పరిష్కారానికి ప్రజల నుండి పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్(సిజీఆర్ఎస్)ద్వారా చేపట్టనున్నట్లు తెలిపారు.గతంలో నిర్వహించే స్పందన స్థానంలో పిజిఆర్ఎస్ ద్వారా ప్రతి సోమవారం కలెక్టరేట్,డివిజన్,మున్సిపల్,మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరింస్తారన్నారు.జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో మునిసిపల్ కార్యలయాల్లో,డివిజన్ స్థాయిలో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక కార్యక్రమం జరుగుతుందని ప్రజలు ఈ అవకావాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## త్వరలో జరగనున్న శ్రీసత్యసాయి జిల్లా పర్తియాత్ర పై సమీక్ష.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు.

**పుట్టపర్తి రూరల్ జూన్ 30 ప్రభాతవార్త**

ప్రపంచ ప్రసిద్ధి గాంచిన పుట్టపర్తి సత్యసాయిబాబా మహాసమాధి చెంత ఆగస్టు 30 మరియు 31 నిర్వహించే శ్రీసత్యసాయి జిల్లా పర్తియాత్రపై సమీక్షా సమావేవం పుట్టపర్తి మండల పరిధిలోని మామిళ్లకుంట క్రాస్ లోని సాయిదర్బార్ ఆలయంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి 13 సమితులు,మరియు 175 భజన మండలి సభ్యులు హజరైయ్యారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జిల్లా అధ్యక్షులు సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యసాయి జిల్లా ప్రధమంగా నిర్వహిస్తున్న పర్తియాత్రను అత్యంత వైభవంగా నిర్వహించాలని,అందుకు అన్ని సమితుల కన్వీనర్‌లు,మండలి సభ్యులు సహకరించాలని పేర్కొన్నారు.పర్తియాత్రలో భాగంగా సాయి యువతచే సంగీత విభావరి,బాలవికాస్ చిన్నారులచేత నృత్యరూపకం,వివిధ వేశదారణలతో విద్యార్థుల ర్యాలి,గ్రామసంకీర్తన,వంటి సంస్కృతికి కార్యక్రమాల నిర్వహణపై సమీక్షాసమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐఎఫ్ఎస్ అధికారి రోమెల్,సేవాసంస్థల ప్రతినిధులు మధుసూదన్, సీతారాముడు,శంకర్‌నారాయణ,సుబ్బారావు పాల్గొన్నారు.

## గౌరిగానిపల్లిలో విజయోత్సవ వేడుకలు



కేక్ కట్ చేస్తున్న దృశ్యం

**లేపాక్షి, జూన్ 30 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి విజయం సాధించడంతో మండలంలోని గౌరిగానిపల్లిలో జనసేన మండల కన్వీనర్ బాలాజీ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ జయప్ప మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి కూటమి రాష్ట్రంలో విజయ దుందుభి మ్రోగించిందన్నారు. కూటమి ఆధ్వర్యంలో రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు కావడంతో పాటు రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందన్నారు. అర్హులైన లక్షలాది మందికి సంక్షేమ పథకాలు అమలు కాలేదన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల హామీలను జూలై 1 నుండి అమలు చేయడం ప్రారంభించారన్నారు. అనంతరం ఆంధ్ర సరిహద్దులోని జగిరెడ్డిపల్లి ఆంజనేయస్వామి దేవాలయంలో 101 టెంకాయలు కొట్టి స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాపిరెడ్డి, గంగాధర్, హనుమంతు, శివకుమార్, ఎస్.బాలాజీ, రంజిత్, జనసేన నాయకులు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కంచిసముద్రంలో పౌరహక్కుల దినోత్సవం



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

**లేపాక్షి, జూన్ 30 ప్రభాతవార్త**

మండలంలోని కంచిసముద్రంలోని ఎస్‌సి కాలనీలో ఎస్ఐ గోపి ఆధ్వర్యంలో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ నేటి సమాజంలో కుల మతాలన్నీ సమానమేనన్నారు. ఏ కులాన్ని కించపరిచరాదన్నారు. మనం సాధారణ మానవునిగా కులమతాలకు అతీతంగా ప్రశాంత జీవితం కొనసాగించలని ఎస్ఐ సూచించారు. కులం పేరుతో ఎవరూ దూషించరాదని తెలిపారు. గ్రామంలో ఉత్పన్నమయ్యే సమస్యలను పెద్ద మనషుల సమక్షంలో పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. పట్టింపులకు వెళ్లి పోలీసుస్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరగరాదని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం దృశ్యం

**అమరాపురం, జూన్ 30 ప్రభాతవార్త**

మండలంలోని హేమావతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004-05 సంవత్సరానికి చెందిన 10వ తరగతి విద్యార్థులు ఆదివారం కలిసి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు వివిధ హోదాల్లో విధులు నిర్వహిస్తున్న వారు, స్థానికంగా వున్న వారు అందరూ కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను భక్తిశ్రద్ధలతో శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో శ్రీసరస్వతీ మాత విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా పూర్వ విద్యార్థులు తమ సందేశాలను బావితరాలకు తీసుకెళ్లడంపై చర్చించారు. ఈ సందర్భంగా విందు భోజనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి మీనాక్షి రామిరెడ్డి, ఉపాధ్యాయులు నిద్రగట్ట హనుమంతరాయ, పాత్రికేయుడు కెంకెర సిద్దేశ్వర, రేణ, నటరాజు, చిదానంద, పెద్దన్న, నయాజ్‌ఖాన్, శ్రీలక్ష్మీ, గీత, చంద్రకళ, మెంబర్ మహాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగి పదవీకాలంలో చేసిన సేవల ద్వారానే గుర్తింపు



సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

**అమరాపురం, జూన్ 30 ప్రభాతవార్త**

అమరాపురం మండల ఎంపిడిఒగా విధులు నిర్వహిస్తున్న మునిస్వామి ఆదివారం పదవీవిరమణ సన్మాన కార్యక్రమాన్ని గ్రామ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, కార్యాలయం సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా నగర పంచాయతీ కమీషనర్ రంగస్వామి, తహశీల్దార్ వెంకటసుబ్బయ్య, ఎంపిపి ఈరన్న, వైస్‌ఎంపిపి కృష్ణమూర్తి, జెడ్‌పిటిసి స్వారక్క నరసింహమూర్తి, కార్పోరేషన్ డైరెక్టర్ వీర కేత రాయప్ప, గగన ఎంటిపిసిలు నారాయణ, జయరాం, కెంచప్ప, కో ఆప్షన్ సభ్యుడు రసూల్‌బాష, సర్పంచులు గోవిందప్ప, చిత్తన్న, నరసింహప్ప, ఈరన్న, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఎంపిడిఒ మునిస్వామి తన పదవీకాలంలో చేసిన సేవల ద్వారా మండలంలో మంచి గుర్తింపు నివ్వడంతో పాటు అవార్డులు కూడా వచ్చినట్లు వారు పేర్కొన్నారు. అనంతరం సన్మాన గ్రహీత మునిస్వామి మాట్లాడుతూ సచివాలయం సిబ్బంది తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తే గ్రామాలతో పాటు మండలాన్ని కూడా అభివృద్ధి పథంలో నిలుపవచ్చని సూచించారు. అనంతరం ఎంపిడిఒ దంపతులకు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ రామాంజినేయులు, ఆర్ఐ గిరీయప్ప, గ్రామ కార్యదర్శులు భాస్కర్, ఈరన్న, నరేష్‌బాబు, మనోహర్‌శర్మ, గోపి, ఫణిరాజ్, ఉపాధి హామీ అధికారులు జగదీష్, ఆర్‌డబ్ల్యుఎస్ రఘు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఉద్యోగులంతా లక్ష్మికుమారిని ఆదర్శంగా తీసుకోవాలి: ఐసిడిఎస్ ఆర్జేడి రోహిణి.



లక్ష్మికుమారిని సన్మానిస్తున్న సిడిపిఓ లు.

**పుట్టపర్తి రూరల్ జూన్ 30 ప్రభాతవార్త**

ఐసిడిఎస్ ఉద్యోగులంతా శ్రీసత్యసాయి జిల్లా పిడి లక్ష్మికుమారిని ఆదర్శంగా తీసుకొని ఆ శాఖ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని ఐసిడిఎస్ ఆ శాఖ కర్నూలు రీజనల్ డైరెక్టర్ రోహిణి పేర్కొన్నారు. శ్రీసత్యసాయి జిల్లా ఐసిడిఎస్ పిడి కార్యలయంలో ఐసిడిఎస్ కంబదూరు సిడిపిఓ వనిజ అక్కమ్మ మడకశిర సిడిపిఓ నాగమల్లేశ్వరి అధ్యక్షతన సన్మాన సభ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమెను పలువురు ఉద్యోగులు ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆర్జెడి మాట్లాడుతూ సత్యసాయి జిల్లా ఏర్పడినప్పటి నుండి లక్ష్మికుమారి పిడిగా విధులు నిర్వర్దింస్తూ ఎక్కడ ఎలాంటి విమర్శలకు తావు లేకుండా పనిచేసి అందరికి ఆదర్శంగా నిలిచిందని.తన క్రింది స్థాయి ఉద్యోగులతో సైతం ఎంతో స్నేహభావంతో మెలిగి వృత్తిపరంగా కార్యకలాపాలు నిర్వహించడంలో తన సత్తా చాటిందని తెలిపారు.అనంతరం లక్ష్మికుమారి మాట్లాడుతూ విధి నిర్వహణలో తనకు సహకరించిన అన్ని శాఖల ఉద్యోగులకు సిబ్బందికి జిల్లాలోని అంగన్వాడీ కార్యకర్తలకు ఆయాలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ కంబదూరు సిడిపిఓ వనజా, అక్కమ్మ,మడకశిర సిడిపిఓ నాగమల్లేశ్వరి,అనంతపురం శ్రీసత్యసాయి జిల్లాకు చెందిన సిడిపిఓలు, సోమందెపల్లి అనురాధ,పెనుకొండ శాంతకుమారి,ఏసిడిపిఓ గిత, సూపర్‌వైజర్లు, శుభారాణి,రజిత,సుజాత,పుష్ప, ఐసిడిఎస్ సూపరిండెంట్ నారాయణరెడ్డి,జిల్లా కోఆర్డినేటర్ సురేష్ సహ అనుబంధ విభాగాలల ఉద్యోగులు పెద్దఎత్తున పాల్గొని పిడి లక్ష్మికుమారి సేవలను కొనియాడారు.

## అలరించిన నృత్యరూపకం



నృత్యం చేస్తున్న విద్యార్థులు

**పుట్టపర్తి రూరల్ జూన్ 30 ప్రభాతవార్త**

ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రశాంతినిలయానికి పవిత్రపర్తియాత్రగా బాపట్ల జిల్లాకు చెందిన 2వేల మంది సత్యసాయి భక్తులు పుట్టపర్తి విచ్చేశారు.అందులో భాగంగా నేటి ఉదయం సాయికుల్వాత్ సభా మండపంలో పేద కుటుంబాలకు చెందిన,రైతులకు, రజకులకు, దర్జీలకు, వారికి అవసరమైన కుట్టు మిషన్‌లు,తొపుడు బండ్లు, ఐరన్ బాక్స్‌లు, మందు పిచకారి చేసే యంత్రాలను ఎంపిక చేసిన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. సాయంత్రం దీనజనోద్ధరణ విద్యార్థులు, మరియు బాలవికాస్ పిల్లల నాటిక, మరియు నృత్యరూపకం ప్రదర్శించారు.ఈ నాటిక ద్వారా అనాథ బాలలను చేరతీసి వారికి విద్య,వసతి,భోజన సౌకర్యాలను సత్యసాయి దీనజనోద్ధరణ పథకం ద్వారా వారిని చేరతీసి ప్రయోజకులుగా మార్చబడిన పిల్లాలు ప్రదర్శించారు.ఈ నృత్యరూపకం చూపరులను ఆకట్టుకుంది. అనంతరం ట్రస్ట్ వర్గాలు నూతన వస్త్రాలను పంపిణీచేశారు.ఈ కార్యక్రమంలో వందలాది మంది సాయిభక్తులు,బాలవికాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## పదవి వరమణ సర్వసాధారణమే

- శేష జీవితం పుణ్యకార్యాలతో గడపాలని సిఐ ప్రవీణ్‌కుమార్



ఎఎస్ఐ కె.దేవదాస్ దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

**బెలుగుప్ప, జూన్ 30 ప్రభాతవార్త**

ఉద్యోగస్తులకు పదవి విరమణ సర్వసాధారణమని, మిగిలిన శేష జీవనం పిల్లలతోను, పుణ్య కార్యాలతో గడపాలని సిఐ ప్రవీణ్‌కుమార్ అన్నారు. బెలుగుప్ప మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ కె.దేవదాస్, భార్య లలితను పదవీ విరమణ పొందిన సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిఐ, ఎస్ఐలు మాట్లాడుతూ.. క్రమశిక్షణ నుంచి ఎంతో ఉద్యోగస్తులతో ఉద్యోగం చేస్తూ ప్రజలలో ఎలాంటి మచ్చ లేకుండా పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ దేవదాస్‌ను కొనియాడారు. రాజకీయ పార్టీ నాయకులు, 30 గ్రామాలకు సంబంధించిన ప్రజలతో ఎన్నికల్లో కానీ, ఫ్యామిలీ కౌన్సిలింగ్‌లో కానీ పోలీసులతో ఎంతో కష్టపడి పని చేశారని తెలిపారు. ఏఎస్ఐగా 34 సంవత్సరాలు పోలీసు విధులను నిర్వహిస్తూ ఎటువంటి సంఘటనలు జరగకుండా తన ఉద్యోగాన్ని కొనసాగించారన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఏఎస్ఐ రామదాసు, బాలనరసింహ, శ్రీనివాసులు, రవి, నాగరాజు, గోపి పాల్గొన్నారు.

## అనాథ విద్యార్థికి ఆసరాగా బద్దేనాయక్

**శెట్టూరు, జూన్ 30 ప్రభాతవార్త**



విద్యార్థినికి ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం నియోజకవర్గంలో అనాథ విద్యార్థినికి ఆసరాగా ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దేనాయక్ నిలిచారు. బ్రహ్మ సముద్రం మండల కేంద్రానికి చెందిన తిమ్మక్క, మారెన్న దంపతుల కుమార్తె నవ్య అను విద్యార్థిని తాడిపత్రి పట్టణంలో ప్రముఖ కళాశాలలో బిఇడి చదివింది. కళాశాలలో చేరేటప్పుడు 10వ తరగతి నుంచి డిగ్రీ వరకు ఉన్న అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్ కళాశాలకు అందజేశారు. ప్రస్తుతం బిఇడి కోర్సు అయిపోయింది. కళాశాల ఫీజు 15000 కడితేనే సర్టిఫికెట్స్ ఇస్తామన్నారు. ప్రస్తుతం ఈ విద్యార్థిని అనాథగా ఉంది. చిన్నప్పుడే తండ్రి కుటుంబానికి దూరమయ్యారు, తల్లి వారం క్రితం అనారోగ్యంతో మరణించింది. ప్రభుత్వం ప్రకటించిన మెగా డిఎస్సీకి దరఖాస్తు చేసుకోవాలంటే సర్టిపికెట్స్ అవసరం ఉంది. దిక్కుతోచని స్థితిలో ఉన్న విద్యార్థిని ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్‌ను సంప్రదించగా ట్రస్ట్ తరుపున 15వేలు చెక్కును బిఆర్ శ్రీనివాసులు చేతులు మీదుగా అందజేశారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు సురేష్, లోకేష్ ఉపాధ్యాయులు రాజన్న పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ దేవస్థానం అభివృద్ధికి కృషి



కార్యక్రమానికి హాజరైన సీనియర్ నాయకులు

**రామగిరి, జూన్ 30 ప్రభాతవార్త**

రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు శ్రీ శ్రీ ముత్యాలమ్మదేవి రెసిడెన్షియల్ ట్రస్ట్ బెంగుళూరు ఆధ్వర్యంలో ముత్యాలమ్మ దేవస్థానం అభివృద్ధి కొరకు మహిళల ఇబ్బంది దృష్టిలో ఉంచుకుని సుమారు 40 లక్షల వ్యయంతో 22 మరుగుదొడ్లు, స్నానపు గది మహిళలకు, పురుషులకు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగిరి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రామ్మూర్తినాయుడు ముత్యాలమ్మ దేవస్థానం ఈఓ వెంకటేష్, మాజీ ఎంపిపి పరం మయాదవ్ తెలుగు యువత అధ్యక్షులు లింగా శ్రీధర్‌నాయుడు నసనకోట ఎంపిటిసి శ్రీనివాసులు హాజరై రిబ్బన్ కోటింగ్ చేయడం జరిగింది. కార్యక్రమానికి బెంగుళూరుకు చెందిన శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ దేవి బెంగుళూరు రెసిడెన్షియల్ ట్రస్ట్ అధ్యక్షులు సిటి మోహన్, ఉపాధ్యక్షులు నరసింహయ్య, ప్రధాన కార్యదర్శి కె.లింగరాజు, జెంటి కార్యదర్శి చంద్రశేఖర్, కార్యదక్షులు అన్నప్ప సంచాలకరు కార్తిక్ ఖజాంచి నరసింహ్ ఆర్వో వేణుగోపాల్ ఆంజినేయులు, మంజునాథ్, ఓబుళపతి, ప్రకాష్ ఆటో నాగప్ప, వీరందరి సహకారంతో వీరందరికీ మండల నాయకులు పరిటాల సునీత ఆదేశాల మేరకు కృతజ్ఞతలు తెలుపుతూ వారందరికీ శాలువాతో పూలమాలవేసి సన్మానించారు.

## 3వ తేదిన అంబేద్కర్ 133వ జయంతోత్సవ కార్యక్రమం

**చెన్నేకొత్తపల్లి, జూన్ 30 ప్రభాతవార్త**



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్.అంబేద్కర్ 133వ జయంతోత్సవ కార్యక్రమాలు జులై 3వ తేదిన జరుగునని ఎం.ఆంజినేయులు మేడాపురం గ్రామానికి చెందని ఎన్ ఎన్ . వే ణు గో పా ల్ తెలిపారు. ఆదివారం చెన్నేకొత్తపల్లి, విగ్రహ ఆవరణంలో అందరివాడు ఉత్సవ సొసైటీ ఆధ్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ.. జులై 3న బుధవారం అందరివాడు ఉత్సవ సొసైటీ ఆధ్వర్యంలో ఈ జయంతోత్సవ కార్యక్రమంను పురస్కరించుకుని కార్యక్రమాలు నిర్వహించనున్నామని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాప్తాడు నియోజకవర్గ శాసన సభ్యులు పరిటాల సునీత హాజరు కానున్నారు. ఈ కార్యక్రమం శ్రీ సత్యసాయి జల్లా రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని మ ండల కేంద్రమైన చెన్నేకొత్తపల్లిలోని అందరివాడు ఉ త్సవ సొసైటీ ఆధ్వర్యంలో బెంగుళూరు సిటీలో ఉంటున్న చెన్నేకొత్తపల్లి మండలం న్యామద్దెల గ్రామానికి చెందిన ఎన్.ఆంజినేయులు మేడాపురం గ్రామానికి చెందిన ఎస్ఎన్.వేణుగోపాల్‌ల వీరిరువురి సహాయ సహకారాలతో తారీఖు 3 బుధవారం జరుగుతుందన్నారు. ముందుగా శాసనసభ్యురాలు చేతులు మీదుగా జ్యోతిప్రజ్వలన, అందరివాడు ఉత్సవ సొసైటీ సభ్యులు ఆధ్వర్యంలో, ఎమ్మెల్యే పరిటాల సునీతను సన్మానించుట, అలాగే 500 మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మానం, ఒక మెడల్ అలాగే సొసైటీ ఆధ్వర్యంలో ప్రశంస పత్రాలను పంపిణీ చేయుట, కార్యక్రమ నర్వాహకులను అలాగే అందరివాడు ఉత్సవ సొసైటీ సభ్యులకు సన్మానం, డా.బిఆర్.అంబేద్కర్ గురించి ప్రసంగం, సమావేశానికి వచ్చిన వారికి అన్నదాన కార్యక్రమం, వెండి రథంపై అంబేద్కర్ చిత్రపటాన్ని చెన్నేకొత్తపల్లి, న్యామద్దెల గ్రామాలలోని పురవీధులలో ఊరేగించుట, వివిధ రకాల ప్రాచీన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి రాజకీయ పార్టీలు, కులాలకు, మతాలకు అతీతంగా బెంగుళూరు సిటీలో ఉంటున్న బిబిఎంపి (బృహత్ బెంగళూరు మహానగర పాలికే) యొక్క సూపర్‌వైజర్లు, మేస్త్రీలు, అన్ని పౌర కార్మిక సంఘాల నాయకులతోపాటుగా పౌర కార్మికులు, అలాగే అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజా సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు రైతులు, మహిళలు, విద్యార్థులు, అంబేద్కర్ అనుచరులు, అభిమానులు అందరూ ఆహ్వానితులే కావున ప్రతి ఒక్కరు తరలి వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు.

## శానిటరీ ఉద్యోగుల సేవలు మరువలేనివి

- మున్సిపల్ కమిషనర్ రామ్‌కుమార్



పదవీ విరమణ పొందిన వారిని సన్మానిస్తున్న దృశ్యం

**ధర్మవరం, జూన్ 30 ప్రభాతవార్త**

ధర్మవరం పట్టణ పరిశుభ్రతలో శానిటరీ ఉద్యోగులు సిబ్బంది యొక్క సేవలు మరువలేనివని, వీరి సేవలు అమోఘమని మున్సిపల్ కమిషనర్ రామ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ శానిటరీ సెక్షన్‌లో మేస్త్రీగా విధులు నిర్వహిస్తున్న నాగరాజు, కార్మికుడిగా విధులు నిర్వర్తిస్తున్న సుబ్బరాయుడు పదవీ విరమణ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో అభినందన, ఆత్మీయ సభను కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ.. పట్టణంలో సుచి శుభ్రత విషయంలో సచివాలయ శానిటరీ సెక్రెటరీలు, మేస్త్రీలు, పారిశుద్ధ్యం కార్మికులు ఎనలేని సేవలు చేస్తూ శుభ్రత పట్ల ఎంతో కీలకపాత్ర వహించడం జరిగిందని తెలిపారు. అనంతరం నాగరాజును, సుబ్బరాయుడును కమిషనర్ రామ్‌కుమార్‌తోపాటు అసిస్టెంట్ కమిషనర్ మధుసూధన్‌రెడ్డి, మేనేజర్ ఆనంద్‌కుమార్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ శ్యామ్‌సన్, కేశవ, సచివాలయ కార్యదర్శిలు, సిబ్బంది, కార్యాలయ ఉద్యోగులు అందరూ కలసి వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సచివాలయ కార్యదర్శిలు, కార్యాలయ శానిటరీ ఉద్యోగులు, పదవీ విరమణ పొందిన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్టిసి ఆదాయమే ఉద్యోగుల ప్రగతికి మూలం..

- డిపో మేనేజర్ సత్యనారాయణ వెల్లడి

**ధర్మవరం రూరల్, జూన్ 30 ప్రభాతవార్త**

ఆర్టిసి ఆదాయమే ఉద్యోగుల ప్రగతికి మూలం అవుతుందని డిపో మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆర్టిసి డిపోలో కండక్టర్ భయపరెడ్డి, జిపిఎన్‌రెడ్డి-డ్రైవర్, ఎస్వీ రమణ-కండక్టర్, అజీజ్‌ఎడిసి పదవీ విరమణ సందర్భంగా అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉద్యోగ విధులలో ఆర్టిసికి పదవీ విరమణ వారందరూ కూడా ఎన్నో సేవలు అందించి మంచి గుర్తింపు పొందడం పట్ల, వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. వీరి శేష జీవితం సుఖసంతోషాలతో కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో వెలసిల్లాలని వారు ఆకాంక్షించారు. అనంతరం తోటి ఉద్యోగస్తులు కూడా పదవీ విరమణ గావింపబడిన వారిని తమదైన శైలిలో ప్రసంగిస్తూ వారికి కృతజ్ఞతలను తెలియజేశారు. అనంతరం డిపో మేనేజర్‌తోపాటు డిప్యూటీ సూపరింటెండెంట్ ప్రేమ్‌కుమార్, ఏఈ సికిందర్, టిఐ-3 శ్రీరాములు, డిపో సీనియర్ ఇన్స్‌పెక్టర్ పెద్దన్న, ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు నాగార్జున రెడ్డి, నేషనల్ మజ్దూర్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మ ఉత్యాలప్ప ఎడిసి మేడాపురం నరసింహులు, ఎస్ఎం.సాహెబ్, ఎంప్లాయిస్ యూనియన్ రీజినల్ నాయకులు బి.నర్సింహులు, ఆర్వి లక్ష్మి, డిపో కార్యదర్శి ముస్తఫా, రిటైర్డ్ వెల్ఫేర్ అసోషియేషన్ నాయకులు తోటి ఉద్యోగులు కలిసి పదవి విరమణ పొందిన వారిని ఘనంగా సత్కరించారు.

# ఎమ్మెల్యే అమిలినేని అధ్వర్యంలో పెన్షన్ల పంపిణీ

-ఉదయం 6 గంటలకే పంపిణీ ప్రారంభం



**కళ్యాణదుర్గం, జూన్ 30 ప్రభాతవార్త**

తెలుగుదేశం, బిజెపి, జనసేన కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోన్న పెంచిన పెన్షన్ పథకాన్ని స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు స్వయంగా పాల్గొని పంపిణీ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో ప్రారంభిస్తున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. సోమవారం ఉదయం గోళ్ల, ముద్దినాయనపల్లి గ్రామంలో పెన్షన్ పథకాన్ని ప్రారంభిస్తారని, అనంతరం శెట్టూరు, కంబదూరు కుందుర్పి, బ్రహ్మసముద్రం మండల కేంద్రాలలో కూడా ఈ పథకాన్ని ప్రారంభించి సాయంత్రం మున్సిపాలిటీ పరిధిలోని గుండ్లప్పదొడ్డి, రెవెన్యూకాలనీల్లో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొంటారని పేర్కొంటున్నారు. కాగా ఆయా అన్ని గ్రామ, వార్డుల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొని పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని అందించడంలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు.

## శెట్టూరు మండలంలో ఎమ్మెల్యే పర్యటన

- యాటకల్లు, లక్ష్మంపల్లి గ్రామాలలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ



ఎమ్మెల్యేతో టిఆర్.తిప్పేస్వామి

**శెట్టూరు, జూన్ 30 ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం నియోజకవర్గం శాసన సభ్యులు అమిలినేని సురేంద్రబాబు శెట్టూరు మండలంలోని యాటకల్లు గ్రామంలో ఉదయం 11:00 గంటలకు, లక్ష్మంపల్లి గ్రామంలో 12:00 గంటలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ నేరుగా పెన్షన్ దారులకు ఇంటి దగ్గరికి వెళ్లి పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహజస్తారు. కావున మండలంలోని ముఖ్య నాయకులు మాత్రమే హాజరు కావాలని అదే విధంగా మండలంలోని అన్ని గ్రామాలలో ఆయా గ్రామ నాయకులు పె న్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల కన్వీనర్ టి.ఆర్.తిప్పేస్వామి కోరారు.

## వరల్డ్ కప్‌లో గెలుపొందిన ఇండియా టీంకు అభినందనలు తెలిపిన చిన్నారులు..



వరల్డ్ కప్‌లో గెలుపొందిన ఇండియా టీంకు తమ నృత్యం ద్వారా అభినందనలు తెలుపుతున్న చిన్నారులు

**ధర్మవరం, జూన్ 30 ప్రభాతవార్త**

నిన్న జరిగిన ఐసిసి టీ-20 వరల్డ్ కప్ ఫైనల్స్‌లో గెలుపొందిన టీం ఇండియా సభ్యులకు అభినందనలు తెలుపుతూ ధర్మవరం పట్టణంలోని శ్రీ లలిత నాట్య కళానికేతన్ వారి ఆధ్వర్యంలో చిన్నారులు సంబరాలు నిర్వహించారు. గురువులు బాబు బాలాజీ, కమలా బాలాజీ, రామ లలిత్యాలు మాట్లాడుతూ.. పిల్లలకు కేవలం నాట్యం మాత్రమే కాకుండా దేశ భక్తిని పెంపొందించడానికి ఈ కార్యక్రమం జరిపినట్లు తెలిపారు. ఇండియా ఈ ఘన విజయం సాధించినందుకు ప్రతి భారతీయుడు గర్వపడుతున్నారని తెలిపారు. ఈ సంభరాలలో పిల్లలు దేశ భక్తి పాటలకు నాట్యం చేసి వారి దేశ భక్తిని చాటి చెప్పారు. బావితరాలకు దేశ: పట్ల దేశ అభ్యున్నతి పట్ల అవగాహన పెంచేందుకే ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో పాల్గొననున్న మంత్రి సత్యకుమార్

**ధర్మవరం, జూన్ 30 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న సత్యకుమార్ (ఫైల్‌ఫోటో)

రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్యాశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ నేడు ధర్మ వరం నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించ నున్నారు. మొట్టమొదటి సారి నియోజకవర్గంలో పర్యటించి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపినీ కార్య క్రమంలో పాల్గొంటున్న సందర్భంగా కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన బోతున్నారని కూటమిలోని మూడు పార్టీల వర్గాలు తెలిపాయి. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ సందర్భంగా ఉదయం 9 గంటల 30 నిమిషాలకు వేల్పుమడుగు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారని అధికార వర్గాం తెలిపారు. పెన్షన్ల పంపిణీ నిర్వహించిన అనంతరం నాగలూరు, ధర్మవరం మున్సిపాలిటీలోని లక్ష్మీనగర్, కొత్తపేట, ఇందిరానగర్, శివానగర్ తదితర ప్రాంతాలలో ఎ న్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని అంతేకాకుండా శివానగర్‌లోని నాగులకట్ట వద్ద పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించిన అనంతరం చేనేత కార్మికులతో వారి సమస్యలపై మంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం పట్టణంలోని శారదా నగర్‌లో ఉన్న మంత్రి వ్యక్తిగత కార్యాలయానికి చేరుకుంటారని ఆయన కార్యాలయ ప్రతినిధులు తెలిపారు.

## నిందితున్న 24 గంటల్లో అరెస్టు చేసిన పోలీసులు

**కళ్యాణదుర్గం టౌన్, జూన్ 30 ప్రభాతవార్త**

కళ్యానదుర్గం పట్టణ శివారులో సంచలనం రేకెత్తించిన కత్తితో గొంతు కోసి హత్య చేసిన కేసునుపట్టణ పోలీసులు 24 గంటల లోపల కేసు మిస్టరీని ఛేదించారు. ఈ సందర్భంగా ఆదివారం పట్టణ సిఐ హరినాథ్ మీడియాతో మాట్లాడుతూ.. ఈ కేసులో బాల నేరస్తుడు జయవర్ధన్ (17)ను అరెస్టు చేసి, మృతుడు వన్నూరు స్వామి భార్యతో చనువుగా ఉన్నాడని మందలించినందుకు హత్య చేసినట్లు అని పోలీసుల విచారణలో వెల్లడించాడని వారు పేర్కొన్నారు.

## గౌరవంగా పదవి విరమణ పొందడం అదృష్టం

- ఆప్ జిల్లా కన్వీనర్ బి.వెంకటరమణ బాబు



పదవి విరమణ పొందిన వారిని సన్మానిస్తున్న వెంకటరమణబాబు

**రాయదుర్గం, జూన్ 30 ప్రభాతవార్త:**

విధి నిర్వహణలో అంకితభావం తాను చేసే పనిలో నిబద్ధత తో ఎంతో మంది అప్పులను సంపాదించుకున్న డ్రైవర్ కేడిమి ప్రకాష్ ఈ రోజు ఎంతో మంది ప్రముఖుల మధ్య గౌరవంగా పదవి విరమణ పొందడం అదృష్టమని ఆప్ జిల్లా కన్వీనర్ బి.వెంకటరమణబాబు పేర్కొన్నారు. ఆదివారం ఆర్టీసి డ్రైవర్ కేడిమి ప్రకాష్ పదవి విరమణ కార్యమ్రంలో ఆయన పాల్గొని ప్రకాష్ దంపతులను శాలువాలు, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పనిచేసే వారికి గుర్తింపు ఎప్పుడు ఉంటుందని, ఆ వరుసలో ప్రకాష్ మొదటి స్థానమని తెలిపారు. విధుల్లో చేరిన నాటి నుంచి ఆలుపెరగకుండా పనిచేసే వారికి ఎదో ఒక రోజు పదవి విరమణ తప్పదని అన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాబిషేకం



సీఎం చిత్రపటానికి పాలాబిషేకం చేస్తున్న ఫించన్ లబ్దిదారులు

**డి.హీరేహాళ్, జూన్ 30 ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అవ్వ తాతలకు ఫించన్‌ను పెంచడంతో పాటు అధనంగా 3వేలు ఫించన్‌ను నేడు పంపిణీ చేస్తుండటంతో ముఖ్యమంత్రి చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ శ్రేణులు, ఫించన్ లబ్దిదారులు ఆదివారం డి.హీరేహాళ్ మండల కేంద్రంలోని శివలింగస్వామి దేవాలయం ఆవరణంలో పాలాబిషేకం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి నాగల్లి పుష్పావతి, మాజీ వైస్ ఆంజినేయులు, తెలుగు తమ్ముళ్ల శ్రీరాములు, తిప్పేస్వామి, శివ తదితరులు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటి సారిగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఫించన్లను పెంచడం తోపాటు అధనంగా మూడు నెలలకు రూ.3వేలు ఫించన్ లబ్దిదారులకు అందించడం ఎంతో సంతోషించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఫించన్ లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## నాగిరెడ్డిపల్లిలో పారిశుద్ధ్య పనులు



నాగిరెడ్డిపల్లి గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేస్తున్న కార్మికులు

**రాయదుర్గం రూరల్, జూన్ 30 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో గత వారం రోజులుగా గ్రామస్థులు వాంతులు, విరోచనాలతో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో పంచాయితీ సిబ్బంది ఆదివారం గ్రామంలో పారిశుద్ధ్యం మరియు తాగునీటి సంబందిత పనులను చేపట్టారు ఈ సందర్భంగా పంచాయితీ కార్యదర్శి కొల్లప్ప, ఏఎన్ఎం నాగమణి, యంఎల్‌హెచ్‌పి ప్రియాంక, ఆశా వర్కర్లు మరియు గ్రామ పంచాయితీ సిబ్బంది గ్రామంలో తిష్టవేసి పారిశుద్ధ్య పనులను యుద్ధప్రాతిపధిక నిర్వహించారు. అలాగే గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి, ట్యాంకుల క్లీనింగ్, వీధుల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లడం, ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు కే.హనుమంతు, వన్నూరుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## దశభుజ గణపతికి ప్రత్యేక పూజలు..

**రాయదుర్గం, జూన్ 30 ప్రభాతవార్త:**



పట్టణంలోని కోట ప్రాంతంలో ఉన్న శ్రీ దశభుజ గణపతికి ఆదివారం ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ఉదయాన్నే సుప్రభాతసేవ, గంగపూజ, పంచామృతాబిషేకం, వస్త్రఅలంకరణ, పుష్పఅలంకరణ, ఆకుపూజ, నైవేద్యం, మహా మంగళహారతి, తీర్థప్రసాదా పూజలు చేపట్టారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణంతో పాటు కర్ణాటకలోని బెంగళూరు, చెల్లికెర, బళ్లారి, చిత్రదుర్గం, ఆంధ్రలోని కళ్యాణదుర్గం, అనంతపురం తదితర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామిని దర్శించుకున్నారు.

## నేడు పింఛన్ల పంపిణీ....

**రాయదుర్గం రూరల్, జూన్ 30 ప్రభాతవార్త:**

వికలాంగులకు, ఒంటరి మహిళలకు తదితర లబ్దిదారులకు నేడు ఫించన్లు పంపిణీ చేయనున్నట్లు స్థానిక ఎంపిడిఓ అల్లాబకాష్ దివారం వార్త ప్రతినిధితో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయదుర్గం మండల పరిధిలో 5370మంది ఫించన్ దారులకు మూడు కోట్ల 65లక్షల 27,500 నగదును సోమవారం ఒకటో తేదీన 115మంది సచివాలయ సిబ్బందితో పంపిణీ నిర్వహిస్తున్నటున్ల ఆయన పేర్కొన్నారు. ఒక్కొక్క సిబ్బంది 50మంది లబ్దిదారులకు ఫించన్ మొత్తాన్ని పంపిణీ నిర్వహించి సోమవారం రోజున దాదాపు 90%లబ్దిదారులకు పంపిణీ చేయడం లక్ష్యంగా పని చేయాలని సూచించినట్లు ఆయన తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ క్లస్టర్, మండల ఇన్‌చార్జ్‌లు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన ప్రకటించారు.



ఎంపిడిఓ అల్లాబకాష్

## మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిసిన సత్యసాయి నీటి సరఫరా కార్మికులు



మంత్రి పయ్యావుల కేశవ్‌తో సత్యసాయి నీటి సరఫరా కార్మికులు

**ఉరవకొండ, జూన్ 30 ప్రభాతవార్త**

రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను ఆదివారం సత్యసాయి నీటి సరఫరా కార్మికులు మర్యాదపూర్వకంగా కలిసారు. పెద్దకౌకుంట్లలోని మ ంత్రి స్వగృహంలో మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిసిన కార్మికులు ఆయన్ను శాలువాకప్పి పూలమాలతో సన్మానించి వివిధ సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. తమకు నెల నెలా జీతాలు, పీఎఫ్ ఇతరత్రా సౌకర్యాలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని విన్నవించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై ఇదివరకే కలెక్టర్‌తో మాట్లాడటం జరిగిందని సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని మంత్రి భరోసా ఇచ్చారని కార్మికులు తెలిపారు.

## గుత్తి మున్సిపాలిటీకి రూ.3.16 కోట్ల ఫించన్ మొత్తం కేటాయింపు



కమీషనర్ మాట్లాడుతున్న దృశ్యం

**గుత్తి, జూన్ 30 ప్రభాతవార్త**

గుత్తి మున్సిపాలిటీకి వివిధ పెన్షన్ల రూపంలో 3.16 కోట్ల రూపాయలను విడుదల చేసిందని కమీషనర్ శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం వార్డు సచివాలయం సిబ్బందితో ఆయన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో 4598 మందికి ఫించన్ల మొత్తం మంజూరైందన్నారు. కేటాయించిన వార్డుల వారిగా సదరు సిబ్బంది ఉదయం 6 నుండి పెన్షన్ల మొత్తాన్ని పంపిణీ చేయాలన్నారు. ఈ మేరకు పంపిణీ సమయంలో తీసుకోవాల్సి న చర్యలను వివరించారు.

## విలేకరి సోదరుడు మృతి



మృతదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**గుత్తి, జూన్ 30 ప్రభాతవార్త**

గుత్తి పట్టణంలో ఓ ప్రముఖ దినపత్రిక విలేకరిగా పనిచేస్తున్న యల్లప్ప సోదరుడు మాతంగి యల్లప్ప (69) మృతి చెందారు. ఇతను గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడేవాడు. ఆయన మృతి పట్ల మాజీ సర్పంచు హుసేన్‌పీరా, టిడిపి నాయకులు గుమ్మనూరు శ్రీధర్, రవి, బోర్‌వెల్ నాగరాజు, జయన్న, సత్య, సూరి, రాము, నాగరాజు, కంబగిరి, ప్రసాద్‌లతో పాటు పలువురు విలేకరులు సంతాపం వ్యక్తం చేశారు.

## 21 నుంచి గురు పౌర్ణమి వేడుకలు



శ్రీ షిర్డిసాయి బాబా మూల విరాట్

**ధర్మవరం రూరల్, జూన్ 30 ప్రభాతవార్త**

పట్టణంలోని సాయి నగర్‌లో గల శ్రీ షిర్డిసాయిబాబా ఆలయంలో జులై 21, 22 ఈ రెండు ర్జోఉలపాటు గురు పౌర్ణమి వేడుకలను నిర్వహిస్తున్నట్లు షిర్డిసాయి బాబా సేవా సమితి అధ్యక్షులు వీరనారాయణ, కార్యదర్శి టి.సి.నారాయణరెడ్డి, కోశాధికారి జలదంకి సూర్యనారాయణ పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. 21వ తేదిన ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు కాకుండా హారతి, బాబా వారికి మంగళస్నానం, ఏకాహం, బాబా పాదదర్శనం, అన్న దాన కార్యక్రమం ధూప హారతి తదితర కార్యక్రమాలు ఉంటుందని తెలిపారు. అదే విధంగా 22వ తేది ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఏకాహం ముగింపు బాబా వారికి మంగళ స్నానం, పంచామృతాభిషేకం, మహా మంగళహారతి, బాబా వారికి లక్ష కుసుమార్చి, ప్రసాధ వినియోగం ఉంటుందని తెలిపారు. కావున భక్తాదులు ఈ గురు పౌర్ణమి వేడుకలకు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని తెలిపారు.

## లబ్దిదారుల వద్దకే పింఛన్ : ఎంపిడిఓ సుబ్బరాజు

**బెలుగుప్ప, జూన్ 30 ప్రభాతవార్త**

బెలుగుప్ప మండల పరిధిలో అర్హులైన 5857 మందికి పింఛన్ దారులు ప్రభుత్వ ఆదేశాల మేరకు జులై 1వ తేదిన 6 గంటల నుంచి పింఛన్లను పంపిణీ చేయునట్లు ఎంపిడిఓ సుబ్బరాజు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 5857 మందికి పింఛన్ దారులకు వారి ఇంటి వద్దకే వచ్చి రూ.7వేలు మంజూరు చేస్తామని తెలిపారు. నూతన ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు ఏప్రిల్, మే, జూన్‌లతో పెంచిన వెయ్యి రూపాలయతోపాటు జులై 4వేలు కలిపి రూ.7వేలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఏ ఒక్కరు కూడా సచివాలయం వద్దకు రాకూడదని ఆయన స్పష్టం చేశారు. అందులో భాగంగా స్టోర్ డీలర్ స్టోర్లలో కూడా ప్రతి ఒక్క రేషన్ కార్డుకి బియ్యం, రాగులు, కందిపప్పు లాంటివి సరుకులన్నీ 1వ తేదిన స్టోర్ల దగ్గర తీసుకోవాలని తహశీల్దారు హరినాథ్‌రావ్ తెలిపారు.

## ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిసిన పెన్షనర్లు

-షాలువాకప్పి సన్మానించి శుభాకాంక్షలు



మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిసి సన్మానిస్తున్న పెన్షనర్ల సంఘం ప్రతినిధులు

**ఉరవకొండ, జూన్ 30 ప్రభాతవార్త**

రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను ఆదివారం ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రతినిధులు కలిసారు. మంత్రి స్వగ్రామమైన పెద్ద కౌకుంట్ల గ్రామంలో మంత్రి పయ్యావుల కేశవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సంఘం ప్రతినిధులు ఆయనకు షాలువాకప్పి పూలమాలతో సన్మానించి మంత్రిగా బాధ్యతలు చేపట్టినందుకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి నెలా క్రమం తప్పకుండా 1వ తేదీన పెన్షనర్లకు పెన్షన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కె.క్రిష్టప్ప, కార్యదర్శి ఎన్.వెంకటస్వామి, కోశాధికారి నారాయణ, ఉపాధ్యక్షులు నజీర్, పోతప్ప, ఎర్రిస్వామి, సహాయ కార్యదర్శి దత్తాత్రేయులు తదితరులు పాల్గొన్నారు.

## నిరాధారమైన ఆరోపణలు చేయడం సరైందికాదు

-ఆలయాభివృద్ధికి కృషి చేస్తుంటే బురద చల్లాలనుకోవడం దారుణం

-ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్

**ఉరవకొండ, జూన్ 30 ప్రభాతవార్త**



అవినీతి, అక్రమాలంటూ తనపై కొందరు నిరాధారమైన ఆరోపణలు చేశారని ఇది సరైంది కాదని ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ ఖండించారు. ఆదివారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆలయాభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాలను కల్పించ డానికి అందుబాటులోవున్న వనరులతో శక్తివంచన లేకుండా అందరి సహకారంతో కృషి చేయడం జరుగుతోందన్నారు. అయితే కౌలు రైతుల సంఘం పేరుతో కొందరు తనపైన ఆలయ సిబ్బందిపైన లేనిపోని ఆరోపణలు చేయడం అర్థరహితమన్నారు. భక్తులు అన్నదానికి, రథం తయారీకు, ఇతరత్రా అభివృద్ధి కార్యక్రమాలకు ఇచ్చే విరాళాలకు సంబంధించి పారదర్శకంగా రికార్డులను నిర్వహిస్తున్నామని ఎవరైనా, ఎప్పుడైనా తనిఖీ చేసుకో వచ్చున్నారు. దాతలైన శ్రీవారి భక్తులను సంప్రదిస్తూ వారిచే అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామన్నారు. ఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్స్ ద్వారా మాడవీధుల్లో సీసీ రోడ్డు, బ్యాంకర్లచేత ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయించామన్నారు. ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడానికి సంబంధితశాఖ అధికారులను సంప్రదించి పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ అన్నారు.

## పెన్షన్ల పంపిణీలో పాల్గొనున్న మంత్రి

**ఉరవకొండ, జూన్ 30 ప్రభాతవార్త**

నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణానికి సోమవారం రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ రానున్నారు. తన స్వగ్రామం పెద్ద కౌకుంట్ల నుండి ఆయన ఉదయం పట్టణానికి చేరుకొని 8వ వార్డు పాతపేట ఆంజినేయస్వామి ఆలయంవద్ద జరిగే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పట్టణంలోని పలు వార్డుల్లో జరిగే పెన్షన్ల పంపిణీలో పాల్గొననున్నట్లు తెలుగుదేశం పార్టీ వర్గాల ద్వారా తెలిసింది.

## నేటి నుండి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

-10,317 మంది పెన్షనర్లకు పంపిణీ కానున్న రూ.7.09 కోట్లు

**ఉరవకొండ, జూన్ 30 ప్రభాతవార్త**

నేటి నుండి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ జరుగనుంది. మండలంలోని 19 గ్రామ పంచాయతీల పరిధిలో 10,317 మంది పెన్షన్ లబ్దిదారులకు 7,09,76,500 రూపాయలను సచివాలయ ఉద్యోగులు ఆర్ఐలు, జూనియర్ అసిస్టెంట్లు, మండల సర్వేయర్లు, బిల్ కలెక్టర్లు, ఇతరత్రా సిబ్బంది ఉదయం 6 గంటల నుండి లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయనున్నారు. సార్వత్రిక ఎన్నికల సందర్బంగా తెలుగుదేశం పార్టీ (ఎన్డీఏ కూటమి) పెన్షనర్లకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు నెలకు పెన్షన్‌ను 4,000 రూపాయలకు పెంచడంతోపాటు ఏప్రిల్, మే, జూన్ నెల నుండి పెన్షన్ల పెంపును వర్తింపజేసిన విషయం తెలిసిందే. తొలిరోజే 100శాతం పెన్షన్ల పంపిణీ పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. మండలంలోని ఆమిద్యాల-1 సచివాలయం పరిధిలో 421 మందికి 28,95,000 రూపాయలు, సచివాలయం-2 పరిధిలో 454 మందికి 30,91,500 రూపాయలు, బూదగవి సచివాలయం పరిధిలో 239 మందికి 16,75,000 రూపాయలు, చిన్నముష్టూరు సచివాలయం పరిధిలో 641 మందికి 42,60,000 రూపాయలు, లత్తవరం సచివాలయం పరిధిలో 336 మందికి 23,22,500 రూపాయలు, మోపిడి సచివాలయం పరిధిలో 398 మందికి 27,36,500 రూపాయలు, నెరమెట్ల సచివాలయం పరిధిలో 338 మందికి 22,77,500 రూపాయలు, నింబగల్లు సచివాలయం పరిధిలో 540 మందికి 36,76,500 రూపాయలు, పెద్దకౌకుంట్ల-1 సచివాలయం పరిధిలో 461 మందికి 31,80,000 రూపాయలు, పెద్దకౌకుంట్ల-2 సచివాలయం పరిధిలో 518 మందికి 35,38,000 రూపాయలు, రాకెట్ల సచివాలయం పరిధిలో 620 మందికి 41,47,500 రూపాయలు, రాయంపల్లి సచివాలయం పరిధిలో 393 మందికి 26,75,000 రూపాయలు, షేక్షానుపల్లి సచివాలయం పరిధిలో 594 మందికి 40,64,000 రూపాయలు, ఉరవకొండ సచివాలయం-1 పరిధిలో 838 మందికి 58,73,000 రూపాయలు, సచివాలయం-2 పరిధిలో 928 మందికి 64,00,500 రూపాయలు, సచివాలయం-3 పరిధిలో 786 మందికి 54,89,500 రూపాయలు, సచివాలయం-4 పరిధిలో 779 మందికి 53,92,500 రూపాయలు, సచివాలయం-5 పరిధిలో 798 మందికి 56,32,500 రూపాయలు, వెలిగొండ సచివాలయం పరిధిలో 235 మందికి 16,49,500 రూపాయలు పంపిణీ చేయనున్నారు.

**CORRECTION OF NAME**

I, B. PRATHAP, NO. 16132517W RANK (NK) L S/O LATE B. ANANDARAO RESIDING AT SRIPURAM (OLD KOJJEPALLI) Village GOOTY MANDAL, ANANTAPUR DIST, 515401 ANDHRA PRADESH. I MY ARMY RECORDS MY MOTHER NAME WAS WRONGLY ENTERED AS B.NAGALAKSHMI INSTEAD OF THIS CORRECTION MY MOTHER NAME IS **BOLIGORLA. NAGALAKSHMI**.

## చెరువుకు అందాన్నిస్తున్న తామర పూలు..!

**ఉరవకొండ, జూన్ 30 ప్రభాతవార్త**

తామర పూలు ఉరవకొండ చెరువుకు సరికొత్త అందాన్నిస్తున్నాయి. చెరువు క్రిష్ణా జలాలతో నిండుగా కనిపిస్తుండగా అందులో తామర పూలు వికసిస్తున్నాయి. దీంతో చెరువు కట్టపై నుంచి పట్టణ ప్రజలు, ప్రధాన రోడ్డు గుండా చాబాల, హోతూరు నుండి ఉరవకొండకు రాకపోకలు సాగించే వాహనదారులు తమ సెల్ ఫోన్లలో అందమైన తామర పూల ఫోటోలను బందిస్తున్నారు. చెరువులో తామర పూలు పూయడం అరుదని ఇటీవలి చెరువులో తామర పూలు అధికంగా కనిపిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు.



# ఘనంగా పిఎస్‌హెచ్‌ఎం లక్ష్మినారాయణకు సన్మానం

అనంతపురం న్యూటౌన్, జూన్ 30 ప్రభాతవార్త

నగరంలోని ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఆదివారం ఉయ్యాలకుంట పిఎస్ హెచ్‌ఎం యం.లక్ష్మినారాయణ పదవీ విరమణ సన్మాన, వీడ్కోలు సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ డా.గేయానంద్, డిట్రైర్డ్ డివైఈవో పి.లక్ష్మినారాయణ, ఏస్టీపీ రాష్ట్ర అధ్యక్షులు కె.హరికృష్ణ, ఏపిటిఎఫ్-1938 రాష్ట్ర సీనియర్ నేత కె.కులశేఖర్‌రెడ్డి, మైనార్టీ వేల్ఫేర్ ఏడి జి.రామ సుబ్బారెడ్డి, వైఎస్ ఆర్‌టిఎఫ్ వ్యవస్థాపకులు, రాష్ట్ర అధికార ప్రతినిధి కె.ఓబుళపతి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ... లక్ష్మినారాయణ చాలా మంచి వ్యక్తి అని, ఆయన మంచి తనం ఏమిటో సభకు వచ్చిన వందలాది మందే సాక్షమ న్నారు. సౌమ్యుడు, మృదస్వభావి అని కొనియడారు. ఆయన పదవీ విర మణ తర్వాత తన శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సుఖః సంతోషంగా గడపాలని ఆకాక్షించారు. లక్ష్మినారాయణ భార్య ఈశ్వరి మాట్లా డుతూ...తనకు పెళ్ళి అయినప్పుడు ఇంటర్ చదువుతున్నాని, అప్పటి నుంచి తన భర్త ఉన్నత చదువులు చదివిస్తున్నారని, ప్రస్తుతం కూడా చదువుతు న్నానని, మరో వైపు ఉద్యోగం సాధించి పిడిగా పనిచేస్తున్నానన్నారు. తన ఆశయమే నా ఆశయమన్నారు. పిఎస్ హెచ్‌ఎం లక్ష్మినారాయణ మాట్లా డుతూ....తనకు 1994 ఆగస్టు 2న ఎస్జీటీగా ఉద్యోగం రావడంతో కంబదూరు మండలం యర్రమాలపల్లిలో ఉద్యోగంలో జాయిన్ అయ్యాన న్నారు. ఆ తర్వాత పాళ్లూరు, ములకనూరు, కదిరిదేవరపల్లి, కళ్యాణదుర్గం లో పనిచేస్తున్నప్పుడు 2005 డిసెంబర్ 5న పిఎస్‌హెచ్‌ఎంగా పదోన్నతి పొంది బ్రహ్మసముద్రం మండలం తీటకల్లుకు బదిలీ అయ్యా నన్నారు. ఆ తర్వాత బెళుగుప్ప మండలం కాలువపల్లిలో పనిచేశానని, ప్రస్తుతం నార్పల మండలం ఉయ్యాలకుంటలోని ప్రైమరీ స్కూల్లో పిఎస్ హెచ్‌ఎంగా పనిచేస్తూ జూన్ 30 (ఆదివారం) పదవీ విరమణ పొందానన్నారు. తాను ఉద్యోగంలో చేరినప్పటీ నుంచి ఇప్పటి వరకు తనకు సహాయ, సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే తన పదవీ విరమణ సన్మాన సభకు వచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం లక్ష్మినార యణ దంపతులను పలువురు ఎంఈవోలు, హెచ్‌ఎంలు, పలు ఉపాధ్యాయ సంఘాల నాయకు లు, టీచర్లు, బంధువులు, మిత్రులు వందలాది మంది ఘనంగా సన్మానించారు.




పిఎస్ హెచ్‌ఎంను సన్మానిస్తున్న దృశ్యం

# పౌరహక్కులు..సమానత్వానికి వరాలు.!

తాడిపత్రి, జూన్ 30, ప్రభాతవార్తః పౌరహక్కులనేవి పౌరులందరూ సమాన హక్కులతో జీవించడానికి మన రాజ్యాంగం కల్పించిన వరాలని పోలీసు అధికారులు పేర్కొన్నారు. పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా ప్రతి నెలా 30వ తేదీన మండల, గ్రామస్థాయి అధికారుల సమన్వయంతో బడుగు, బలహీన వర్గాలకు చెందిన కాలనీ ల్లో పౌరహక్కులపై అవగాహన కల్పిస్తున్నారు. అందులో భాగంగానే యాడికి మండలం వేములపాడు ఎస్సీ కాలనీ లో సీఐ నాగార్జునరెడ్డి, పెద్దపప్పూరు ఎస్సీ కాలనీలో ఎస్సై గౌస్ బాషాలు ఈ అవగాహన కార్యక్రమాన్ని చేప ట్టారు. చట్ట ప్రకారం పౌరులం దరికీ అవకాశాలు, రక్షణ, మత స్వేచ్ఛ, వ్యక్తిగత శీలానికి భద్రత వంటి విషయాల్లో సమానత్వం పాటిం చడం ప్రభుత్వ బాధ్యతని సీఐ పేర్కొన్నారు. పౌరహక్కుల ద్వారా సమాజం నుంచి సున్నితమైన అంటరాని తనాన్ని తొలగించడం సులభతరమైందని ఆయన అన్నారు. మండల, గ్రామ స్థాయి అధికారులు ప్రతి నెలా ఎస్సీ, ఎస్టీ కాల నీల్లో పౌరహక్కులపై అవగాహన కల్పించడం ద్వారా ఆయా సామాజిక వర్గా లకు ప్రభుత్వం మద్దతుగా నిలిచ నట్లు అవుతుందని సీఐ పేర్కొన్నారు. ప్రజల భౌతిక, మానసిక సమగ్రతను రక్షించి వివక్షతను రూపుమాపడమే పౌరహక్కుల ప్రధాన ఉద్దేశమని ఎస్సై గౌస్ బాషా పేర్కొన్నారు. పౌరహక్కులపై అవగాహన కల్పించడంలో పోలీసు శాఖ మినహా ఇతర భాగస్వాములైన రెవెన్యూ, పంచాయతీ రాజ్, సాంఘీక సంక్షేమ శాఖ అధికారులు గైర్హాజరవడంపై విద్యావంతులైన ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గీయులు అసంతృప్తి వ్యక్తం చేయడం విశేషం.



వేములపాడులో పౌరహక్కుల గురించి అవగాహన కల్పిస్తున్న సీఐ నాగార్జునరెడ్డి



పెద్దపప్పూరు ఎస్సీ కాలనీలో అవగాహన కల్పిస్తున్న ఎస్సై గౌస్ బాషా

# ఉద్యోగానికే విరామం...పోరాటాలకు కాదు

## తన రిటైర్డ్‌మెంట్ సభలో ఏపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.నరసింహులు

అనంతపురం న్యూటౌన్, జూన్ 30 ప్రభాతవార్త

నగరంలోని కెఎస్‌ఆర్ జూనియర్ కళాశాలలో ఆదివారం రాప్తాడు హైస్కూల్ హెచ్‌ఎం, ఏపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.నరసింహులు పదవీ విరమణ సన్మాన, వీడ్కోలు సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జెడ్పీ ఛైర్మెన్ బోయ గిరిజమ్మ, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, మాజీ ఏడిసిసి ఛైర్మెన్ కుమారి లిఖిత, అనంతపురం డీవైఈవో శ్రీనివాసరావు, ఏపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాండురంగ వర ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. హెచ్‌ఎం బి.నరసింహులు విద్య, ఉపాధ్యాయ రంగానికి దాదాపు మూడున్నర దశాబ్దాలుగా రాజీలేని పోరాటాలు చేశారన్నారు. ఉద్యమ నాయకుడిగా, జిల్లా, రాష్ట్ర స్థాయి ఏపిటిఎఫ్ నాయకులుగా ఉమ్మడి సంఘాల ఉద్యమాలకు జేఏసి ఉద్యమ నాయకుడుగా, సమైఖ్యాంధ్ర ఉద్యమ నేతగా వేలాది మంది టీచర్లకు, ఉద్యోగుల సమస్యలపై పోరాడి వాటిని పరిష్కరించడానికి కృషి చేశారన్నారు. ఇలాంటి నాయకులు చాలా అరుదని, విద్యార్థి దశ నుండి అంచలెంచలుగా ఎదిగి ప్రజా సంఘాలకు, ఉద్యోగ సంఘాలకు ఎనలేని సేవలు అందించారని, వీరి సేవలు సమాజానికి సైతం ఎంతో అవసరమన్నారు. హెచ్‌ఎం, ఏపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.నరసింహులు మాట్లాడుతూ...తనకు ఏనలేని గౌరవాన్ని, తన ఇంటి పేరుగా మార్చుకునేంతగా ఏపిటిఎఫ్ సంఘం నాకు వన్నె తెచ్చిందని, ఏపిటిఎఫ్ నాయకుడిగా వేలాది మంది టీచర్ల చేత గుర్తించబడటం పూర్వజన్మ సుకృ తంగా భావిస్తున్నా న్నారు. ఇంత మంది ఉద్యోగులు, ఉపాధ్యాయయుల మెప్పు పొందడం గర్వంగా ఉం దని, ఉపాధ్యాయ లోకం భావి సమాజానికి మరింత సేవలు అందించాలని, ప్రతి ఉపాధ్యా యుడు సంఘంతో పాటు విద్యా ర్థులకు కూడా న్యాయం చేస్తూ సమాజంలో గౌరవ మర్యాయ దలు పొందాలన్నారు. తాను ఉద్యోగా నికే విరామని, పోరా టానికి కాదని, తనలో శక్తి ఉన్న ంత టీచర్లు, ఉద్యోగుల సమస్య లపై నిరంతరం పోరాటాలు చేస్తానని తెలిపారు. అనంతరం ఏపిటిఎఫ్ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు, ఇతర ఉపాధ్యాయ సంఘాల నాయకులు, హెచ్‌ఎం సంఘం, ఎంఈవో సంఘాల నాయకులు, పూర్వ విద్యార్థులు, బంధు మిత్రులు దాదాపు 1000 మందికి పైగా పాల్గొని ఘనంగా సన్మానం చేశారు.



హెచ్‌ఎం నరసింహులను సన్మానిస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

# ఎంఈఓ-2 సమస్యలపై మంత్రికి వినతి

అనంతపురం న్యూటౌన్, జూన్ 30 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలో పనిచేస్తున్న ఎంఈఓ-2లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆదివారం రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిసి వినతిపత్రం అందజేశ్వారు. ఈ సందర్భంగా ఎంఈఓ-2 సంఘం జిల్లా అధ్యక్షులు భవాని శంకర్, జిల్లాప్రధాన కార్యదర్శినారపరెడ్డి మాట్లాడుతూ.. గత సంవత్సరం కాలంగా రాష్ట్ర వ్యాప్తంగా 679 మంది ఎంఈఓ-2లు విధులు నిర్వహిస్తున్నారన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 63 మంది ఎంఈఓ-2లు విధులు నిర్వహిస్తున్నారు. 2005 నుంచి ఉమ్మడి సర్వీసు రూల్స్ లేకపోవడం వలన 95 శాతం విద్యా వ్యవస్థలో పని చేస్తున్న జిల్లా పరిషత్ మేనేజ్‌మెంట్‌కు చెందిన తమకు ఎలాంటి పదోన్నతులు లేకుండా రిటైర్డ్ కావలసిన పరిస్థితులను ఎదుర్కొంటున్నా మన్నారు. గత సంవత్సరం జూన్ మాసంలో మమ్మల్ని గత ప్రభుత్వం సరైన మార్గదర్శకాలు, జాబ్ ఛార్టు లేనటువంటి ఎంఈఓ-2లుగా రాష్ట్ర వ్యాప్తంగా కన్వర్షన్ చేయడం జరిగిందన్నారు. ఎంఈఓ-2లుగా అకాడమిక్ విషయాలు చూడటానికి మేము ఎంతో ఆశతో ఈ కన్వర్షన్‌కి రావడం జరిగిందన్నారు. కానీ గత ప్రభుత్వం మాపై కక్షపూరితంగా వ్యవహరించి మా జాబ్ చార్ట్ అసంబద్దంగా తయారు చేయడం జరిగిందన్నారు. కానీ గత ప్రభుత్వం మాపై కక్షపూరితంగా వ్యవహరించి మా జాబ్ చార్ట్ అసంబద్దంగా తయారు చేయడం జరిగిందన్నారు. నూతన ప్రభుత్వం మాకు న్యాయం చేస్తుందనే నమ్మకంతో పలు సమస్యలను మీ దృష్టికి తీసుకువ స్తున్నామన్నారు. ఎంఈఓ-2 పేరును ఎంఈఈఓ అకాడమిక్‌గా మార్చాలన్నారు. ఎంఈఓ-2 జాబ్ చార్ట్‌ను సవరించాలన్నారు. మా సర్వీస్, ఇతర విషయాల ను జిల్లా విద్యాశాఖ అధికారి పరిధిలోనికి తీసుకొని రావాలన్నారు. జిల్లా పరిషత్ మండల విద్యాశ్శాఖ అధికారులకు అందని ద్రాక్షలా ఉన్నటువంటి ఉప విద్యాశాఖ అధికారి పోస్టును ప్రమోషన్ రూపంలో ఇప్పించాలన్నారు. ఎంఈఓ-2లకు ఎంఈఓ-1లతోపాటు సమాన హోదా, అధికారాలు కల్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేరిన పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు మేము ప్రభుత్వంతో మమేకమై పని చేస్తామన్నారు. అన్యాయానికి గురైన తమకు న్యాయంచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పలువురు ఎంఈఓ-2లు పాల్గొన్నారు.

# రెగ్యులర్ పంచాయితీలను నిర్లక్ష్యం చేస్తూ ఇంచార్జ్ పంచాయితీలకు పరిమితమైన కార్యదర్శులు

## వారంలో ఒక్కరోజు రెగ్యులర్ పంచాయితీలకు వెళ్లుతున్న కార్యదర్శులు

## ఇన్‌చార్జ్ పంచాయితీలకు కార్యదర్శులు పరిమితమైనా చూసి చూడన్నట్లు వ్యహరిస్తున్న ఉన్నతా అధికారులు.

అనంతపురం రూరల్,జూన్30ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం చియ్యేడు గ్రామ పంచాయితీ కార్యదర్శిగా గ్రేడ్3 క్యాడర్‌కు చెందిన ఎం మల్లికార్జునరెడ్డి రెగ్యులర్ పంచాయితీ కార్యదర్శిగా విధులు నిర్వహించే ఆయనను పంచాయితీరాజ్‌శాఖ జీఓకు విరుద్ధంగా గ్రేడ్1 అండ్ గ్రేడ్2 కార్యదర్శులు విధులు నిర్వహించావలసిన మేజర్ పంచాయితీకి గ్రేడ్3 కార్యదర్శి అయిన ఎం.మల్లికార్జునరెడ్డిని ఇన్‌చార్జ్ కార్యదర్శిగాఎం. మల్లికార్జునరెడ్డిని అప్పటీ అనంత అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు డిపిఓ రుద్రంపేట పంచాయితీ ఇన్‌చార్జ్ కార్యదర్శిగా నియమించడంతో అప్పటీ నుంచి రెగ్యలర్ పంచాయితీ అయిన చియ్యేడుకు వారంలోఒక్కరోజు మాత్రమే వెళ్తూ ఆ పంచాయితీనినిర్లక్ష్యం చేస్తూ ఇన్‌చార్జ్ పంచాయితీ అయిన రుద్రంపేటకే పరిమితం కావడం జరుగుతంది. అదే విధంగా గ్రేడ్4 పంచాయితీ కార్యదర్శి క్యాడర్‌కు చెందిన లక్ష్మినారాయణ మన్నీల గ్రామ పంచాయితీకి రెగ్యులర్ కార్యదర్శిగా విధులు నిర్వహించడం జరుగుతుంది అయితే ఈయనను కక్కలపల్లికాలనీ పంచాయితీ ఇన్‌చార్జ్ కార్యదర్శిగా పంచాయితీరాజ్‌శాఖ జీఓకు విరుద్దంగా గ్రేడ్1 అండ్ గ్రేడ్2 కార్యదర్శులు విధులు నిర్వహించావలసిన మేజర్ పంచాయితీకి వైసిపి అధికారంలో ఉన్న సమయంలో అప్పటీ రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆదేశాల మేరకు డిపిఓ గ్రేడ్4 కార్యదర్శి అయిన లక్ష్మినారాయణను నియమించడంతో గత మూడు సంవత్సరాలుగా ఈయన కక్కలపల్లికాలనీ పంచాయితీ ఇన్‌చార్జ్ కార్యదర్శిగా విధులు నిర వ్హహిస్తు రెగ్యు లర్ పంచాయితీ అయిన మన్నీలను నిర్లక్ష్యం చేస్తూ అక్కడి ప్రజల సమస్య లను గాలికి వదిలేసి కేవలం ఇన్‌చార్జ్ పంచాయితీకి పరిమితం కావడం జరుగుతుంది. మొన్న జరిగిన ఎన్నిక లలో వైసిపి ప్రభుత్వం పోయి ఇప్పుడు టిడిపి, జనసేన,బిజెపి కూటమి ప్రభుత్వం ఏర్పాడి రెండు నియోజ కవర్గాలోను ఎమ్మెల్యేలుగా కొత్తవారు గెలుపొందడం జరిగింది. నూతన ప్రభుత్వంలోనైన మేజ ర్ పంచాయితీలకు గ్రేడ్1 అండ్ గ్రేడ్2 పంచాయితీ కార్యదర్శులను నియమించి పంచాయితీ రాజ్‌శాఖ జీఓ అమలు చేసి గ్రేడ్1 అండ్ గ్రేడ్2 కార్యదర్శులకు మేజర్ పంచాయితీలను కేటాయించి ఉన్నతా ధికారులు న్యాయం చేస్తారా లేకపోతే మాకేమి పట్టాన్నట్లు వ్యహరిస్తారా అనేదానిపై వేసి చూడాలి.



మేజర్ పంచాయితీలకు గ్రేడ్I అండ్ గ్రేడ్2 కార్యదర్శులను నియమించాలనే జీఓ

# మాటతప్పని మడమతిప్పని నేతలు సిఎం,ఎమ్మెల్యే

## అనంత రూరల్ మండల టిడిపి నాయకులు.

అనంతపురం రూరల్,జూన్ 30 ప్రభాతవార్త:

మాటతప్పని మడమతిప్పని నేతలు సిఎం నారా చంద్రబాబునా యుడు, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అని రూరల్ మండల మాజీ జెడ్పిటిసి మేకల వేణుగోపాల్,మండల ప్రధాన కార్యదర్శి పాముదాయి రఘు,మాజీ మండల కన్వీనర్ జయకృష్ణాలు తెలిపారు.ఆదివారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో వారు మాట్లాడు తూ మొన్న జరిగిన ఎన్నికల సమయంలో నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమికి రాష్ట్రం లోని ప్రజలందరు ఓటు వేసి అత్యధిక మెజార్టీని ఇవ్వడం జరిగిందని అదే విధంగా రాప్తాడు నియోజకవర్గంలోని ప్రజలందరు పరిటాల సునీతకు అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించడం జరిగిందని పరిటాల సునీతకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాధములు తెలియజేయడం జరుగుతుందన్నారు. నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రంలోని అవ్వతాతలకు 3వేలఫించన్‌ను 4 వేలుకు పెంచడంతో పాటు ఏప్రిల్,మే,జూన్ నెలలకు సంబందించిన మూడు నెలల 1000 చోప్పున మూడు నెలల ఫించన్‌ను 3 వేలు కలిపి మొత్తం జూలై నెలలో 7 వేలు అందించడం జరుగుతుందని హమి ఇవ్వడం జరిగిందని ఇచ్చిన హామీ మేరకు జూలై 1న ఫించన్ దారులకు 7 ఎ ే ల ు ఎ ి ం చ ్ న ్ న ు అందిస్తూ మాటతప్పని మడమ తిప్పని నేతగా సిఎం నారా చంద్రబాబు నాయుడు నిలవడం జరుగుతుందన్నారు. పెంచిన నూతన ఫించన్ పంపిణీ కార్యక్రమానికి సోమవారం అనంత రూరల్ మండలం రాచానపల్లి పంచాయితీకి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విచ్చేయడం జరుగుతుందని కావున మండలం,గ్రామంలోని టిడిపి, జనసేన,బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని పెంచిన నూతన ఫించన్లు ప్రతి ఒక్కరికి ఇంటీ వద్దకే అందించే విధంగా పాటుపడాలని వారు కోరారు.



మాట్లాడుతున్న టిడిపి నేతలు.

# ప్రజలకు అందించిన సేవలు చిరకాలం గుర్తుంటాయి

## - పదవి విరమణ సభలో ఎమ్మెల్యే కందికుంట

కదిరి, జూన్ 30 ప్రభాతవార్త

.ప్రజలకు అందించిన సేవలు చిరకాలం గుర్తుంటాయని సత్యసాయి జిల్లా ప్రజా రవాణా అధికారి మధుసూధన్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఆర్టిసి డిపోలో అసిస్టెంట్ మేనేజర్‌గా విధులు నిర్వర్తిస్తున్న మోకా హరిమోహన్, పదవీ విరమణ సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హరిమోహన్‌ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారానికి కృషి చేశారని, రాష్ట్రస్థాయిలోనే గుర్తింపు తెచ్చారని ఆయన గుర్తు చేశారు. డిపో మేనేజర్ మైనుద్దీన్ మాట్లాడుతూ.. కదిరి డిపోకు ప్రత్యేక బస్సులు నడప డంలోకానీ, ఉద్యోగులకు సేవలు అందించడంలో మోకా హరిమోహన్ అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. స్థానిక డిఎం దుశ్శాలువాతో పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో ఎన్‌ఎంయు నాయకులు రమణ, తోటి ఉద్యోగులు డిపో సూపర్‌వైజర్లు రామకృష్ణ, నబి రసూల్, యాకుబ్‌ఖాన్, బైరిశెట్టి, ఉప్పన్నలు పాల్గొన్నారు.



హరిమోహన్ దంపతులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే కందికుంట

# పింఛన్ పెంపు అభినందనీయం

## - మైనార్టీ నాయకులు జౌలి బాబా

కదిరి, జూన్ 30 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఇచ్చే పింఛన్ మొత్తాన్ని పె ంచడం అభినం దనీయమని మాజీ వక్ఫ్‌బోర్డు డైరెక్టర్; తెలుగుదేశ ంపార్టీ మైనార్టీ నాయకులు తుమ్మల జౌలి బాబా ఫక్రుద్దీన్ పేర్కొ న్నారు. ఆదవారం ఆయన మీడ ియాతో మాట్లాడుతూ.. ఎన్నికల సమ యంలో ఇచ్చిన హామీలకు కట్టు బడి చంద్రబాబు పింఛన్ మొత్తాన్ని రూ.3నుంచి 4వేలకు పెంచా రన్నారు. పెంచిన పెన్షన్ మొత్తం (ఏప్రిల్, మే, జూన్) మాసాలకు సంబం ధించిన 3వేలుతోపాటు పెంచిన 1000 కలిపి జులై 1 నేటి (సోమవారం) నుంచి జరిగే పె న్షన్ పంపిణీలో కూటమి నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఆయన తోపాటు టిడిపి నాయకులు లక్ష్మినారాయణరెడ్డి, రామాంజినే యులు, వెంకటరమణారెడ్డి, గిరినాథ్‌రెడ్డి, యల్లప్పలు పాల్గొన్నారు.



మాజీ వక్ఫ్‌బోర్డ్ డైరెక్టర్ బాబా

# మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బిజేపి నాయకులు

ఓబుళదేవరచెరువు, జూన్ 30, ప్రభాతవార్త : ప్రధాన మంత్రి నరేంద్రమోది దేశంలోని వివిధ ప్రాంతాల్లో అసామాన్య సేవలు అందించిన వ్యక్తుల తెలుసుకునే కార్యక్రమం మన్ కీ బాత్ అని బిజేపి మండల అధ్యక్షుడు రంగారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో స్థానిక నాయకులతో కలసి మన్ కీ బాత్ కార ్యక్రమాన్ని టెలివిజన్ ద్వారా వీక్షించారు. పురోగతి, స్థితిగతులు, ఇతర అంశాలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తన సందేశం ద్వారా ప్రజ లకు వివరించారన్నారు. అదే విధంగా భారతీయ జనతాపార్టీ రాష్ట్ర ఆర్గా నిక్ సెల్ కన్వీనర్ చింతా శరత్‌కుమార్‌రెడ్డి మాధవ గురుకులంలో విద్యార్థులతో కలసి మన్ కీబాత్ ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా యూత్ కార్యదర్శి నరేష్‌బాబు, చంద్ర, రామయ ్య, కిష్టప్ప, వీరాంజినేయు లు, సురేష్, లక్ష్మిరెడ్డి, రామిరెడ్డి, రవి, ఖాదర్‌బాష, సుభాని, రఫీ తదితరులు పాల్గొన్నారు.



మన్ కీ బాత్ వీక్షిస్తున్న బిజేపి నాయకులు

# నేడు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేయనున్న ఎమ్మెల్యే

ఓబుళదేవరచెరువు, జూన్ 30, ప్రభాతవార్త : నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో టిడిపి అధికారంలోకి వస్తే సామాజిక భద్రతా పింఛన్లు ఏప్రిల్ నుంచే రూ 4 వేలు ఇస్తామన్న హమీ అమల్లో భాగంగా పుట్టపర్తి నియోజకవర్గ వ్యాప్తంగా నేడు(సోమవారం) ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను లబ్ధిదారులకు అందచేయనున్నారు. ఇందులో భాగంగా మండల కేంద్రం బిసి కాలనీలో ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డితో పాటు మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, ఆర్డీఓ భాగ్యరేఖలు పింఛన్లు పింపిణీ చేయనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు ప్రతికా ప్రకటనలో తెలియచేశారు. కనుక ఈ కార్యక్రమానికి ఎంపీడిఓ,తహశీల్దార్, డిఆర్‌డిపి, సచివాలయ ఉద్యోగులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ శ్రేణులు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని వెల్లడించారు.



ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి

# పదవీ విరమణ పొందిన ఉద్యోగికి ఘన సన్మానం

ఓబుళదేవరచెరువు, జూన్ 30, ప్రభాతవార్త : మండలంలోని మిట్టిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత సహాయకుడు గౌడ్ జయరాజ్ ఆదివారం పదవీ విరమణ గావించారు. ఈ సందర్భంగా అతని మిత్రులు దుశ్శా లువలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఆయర్ ఆరోగ్యాలతో శేషజీవితం ఆనం దంగా, సుఖమయంగా జరిగిపోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



జయరాజ్‌ను సన్మానిస్తున్న మిత్రులు

# అరుణాచలంలో ఘనంగా ముగిసిన అరుణాచలేశ్వరుని అనుష్టానం

అనంతపురం ఓల్డ్‌టౌన్, జూన్ 30 ప్రభాతవార్త

అరుణాచలంలో సాయిట్రస్ట్ ఆధ్వర్యంలో గత సోమవారం నుండి ప్రారంభమైన అరుణాచలేశ్వరుని అనుష్టానం కార్యక్రమం ఘనంగా ముగిసింది. దాదాపు 63 మంది భక్తులు అనుష్టానం కార్యక్రమంలో పాల్గొని నామ జపం చేశారు. ప్రతిరోజు ఉదయం 5 నుండి 6 గంటల వరకు గోపూజ కార్యక్రమం, 6 నుండి 7.30 గంటల వరకు రుద్రాభిషేకం, ఉదయం 6 నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్విరా మంగా అరుణాచల శివ నామజపం సాయంత్రం 6.30 నుండి 8 గంటల వరకు శివపురాణం, అరుణాచల మహత్యం ప్రవచనంతో పాటు ఒక లక్ష లిఖిత నామ జపం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అరుణాచలంలోని వేదనగరిలో నిర్వహించామని సాయిట్రస్ట్ అధ్యక్షులు విజయసాయికుమార్ తెలిపారు. తదుపరి అరుణాచలంలో జరిగే కార్యక్రమ వివరాల కొరకు 8712345520, 9848345520కు సంప్రదించాలని సాయిట్రస్ట్ అధ్యక్షులు విజయసాయికుమార్ కోరారు.



కార్యక్రమంలో పాల్గొన్న 63 మంది భక్తులు

# నీటి సమస్యను వెంటనే పరిష్కరిస్తాం

## - ఆకుల విజయ్‌కుమార్

నార్పల రూరల్, జూన్ 30 ప్రభాతవార్త

నార్పల మండల కేంద్రంలోని బుడగజంగాలకాలనీలో తాగునీటి సమస్య, మురుగునీటి కాలువల అపరిశుభ్రంగా వున్నాయని స్థానిక ప్రజలు టిడిపి నాయకులు ఆకుల విజయ్‌కుమార్ (బాబు)కు ఆదివారం విన్నవించారు. జంగాలకాలనీలో సమస్యలపై గత కొన్ని నెలలుగా పంచాయతీ అధికారులకు ఎన్నిమార్లు విన్నవించినా సమస్యలు పరిష్కరించలేదన్నారు. ఆకుల విజయ్‌కుమార్ కాలనీలో పర్యటించి వెంటనే పంచాయతీ సిబ్బందికి చరవాణి ద్వారా సమస్యను సత్వరమే పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ నార్పల గ్రామ పంచాయతీలో తాగునీరు, మురుగునీటి కాలువల అపరిశుభ్రత సమస్యను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. అపరిశుభ్రత వల్ల కాలనీలో విష జ్వరాలు వచ్చే అవకా శం వుందన్నారు. ఎక్కడ సమస్యలు తలెత్తకుండా పంచాయతీ సిబ్బంది సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



కాలనీవాసులతో మాట్లాడుతున్న ఆకుల విజయ్‌కుమార్

# నూతన దేవాలయానికి విగ్రహాలు వితరణ

నార్పల రూరల్,జూన్ 30 ప్రభాతవార్త

మండల కేంద్రంలో వెలసిన శ్రీఅయ్యప్ప స్వామి దేవాలయంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయంకు కీర్తిశేషులు డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి (జమ్ములమడు గు) కుమారుడు డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, హరితరెడ్డి దంపతులు దాదాపు 55 వేల రూపాయల విలువ చేసే శ్రీనరసింహస్వామి, శ్రీలక్ష్మీదేవి ఉత్సవ విగ్రహాలను ఆలయన ప్రధాన అర్చకులు బ్రహ్మేంద్ర స్వామికి ఆదివారం అం దచేశారు. సొంత గ్రామంలో దేవాలయానికి తనకు తోచిన సహాయం చేయడం ఆనందంగా వుందని వారు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నార్పల సత్యనారాయణరెడ్డి, భాస్కర్, సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.



విగ్రహాలను అందచేస్తున్న దాతలు

# చెట్లు నాటితే క్షేమం.. బహుజన యువసేన చంద్ర చర్ల హరి

అనంతపురం కల్చరల్, జూన్ 30 ప్రభాతవార్త

చెట్లు నాటితే క్షేమం.. చెట్లు నరికితే క్షామం అని బహుజన యువజన చంద్రా చర్ల హరి అన్నారు. ఆదివారం బహుజన యువసేన చంద్ర చర్లహరి, విసి డిస్టెన్స్ ఎడ్యుకేషన్ సొసైటీ ఛైర్మన్ వాల్మీకి చౌడప్ప, టెన్నిస్ అకాడమీ కోచ్ హరి కిషోర్ ఆధ్వర్యంలోమొక్కలు పంపిణీ చేసి, వాటినినాటించారు. టెన్నిస్ ఆటలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మెడల్స్‌తో ప్రోత్సాహన్ని అందించారు. ఈ సందర్భంగా చంద్రచర్ల హరి మాట్లాడుతూ.. టెన్నిస్ అకాడమీ పిల్లలతో అకాడమీ చుట్టూ దాదాపు 100 మొక్కలు నాటించి పిల్లలకు పర్యవరణ పరిరక్షణపై అవగాహన కల్పించా మన్నారు. తల్లి లాంటి ప్రకృతిని రక్షిస్తే ప్రకృతి మనల్ని రక్షిస్తుందని సూచిం చారు. విద్యతోపాటు పర్యవరణ పరిరక్షణ, క్రీడలపై ఆసక్తి పెంపొంది ంచుకోవాలన్నారు. అనంతపురంలో ఉన్న తల్లిదండ్రులు ఈ అకాడమీ సందర్శించి టె న్నిస్ అకాడమీ అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలని చంద్ర చర్ల హరి సూచించారు. కార్యక్రమంలో వాల్మీకి ప్రసాద్, సంఘ సేవకురాలు చాముండేశ్వరి, స్వామి కణంపల్లి రమేష్, కణంపల్లి శంకర్, హ్యూమన్ రైట్స్ హరి, శశి లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.



చెట్లు నాటే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

# నేటి నుండి ఎండియు వాహనాల ద్వారా రేషన్ పంపిణీ

యాడికి, జూన్ 30 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా సోమవారం నుండి ఎండియు వాహనాల ద్వారా రేషన్ బియ్యం లబ్దిదారులకు పంపిణీ చేయడం జరుగుతుందని ఆదివారం డిప్యూటి తహశీల్దార్ సూర్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఎండియు వాహనాల ద్వారా పంపిణీ చేసే నిత్యావసరసరుకులు లబ్దిదారులకు ఇంటి వద్దకే పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.

# మన్‌కీబాత్ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు

ముదిగుబ్బ, జూన్ 30 ప్రభాతవార్త

మన్‌కీబాత్ కార్యక్రమంలో భాగంగా దేశ ప్రధాని నరేంద్రమోడి 130 కోట్ల మంది దేశప్రజలకు తన మనసులోని మాటలను మన్‌కీబాత్ కార్యక్రమం ద్వారా వినిపించారు. ఇందులో భాగంగా రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖా మంత్రి సత్య కుమార్‌యాదవ్ ఆదేశాల మేరకు ముదిగుబ్బ మండలంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సోముల ప్రకాష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్యం, ఆరోగ్యం, మహిళా సాధికారత, సమ్మి ళత, తదితర మరెన్నో కార్యక్రమాలు నిర్వహించి వాటితో పాటు మన్‌కీబాత్ కార్యక్రమం ద్వారా సమాజాన్ని, ప్రజలను కార్యో న్ముఖులను చేసిందని తెలి పారు. ఈ కార్యక్రమం వందవ ఎపిసోడ్ ప్రసారం అవుతున్న సందర్భంగా ప్రధాని మోడికి భారతీయజనతాపార్టీ నాయకులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ముదిగుబ్బలో 63,67,68 బూతుల్లో రేడియోలు, టివిలు, సెల్‌ఫోన్లు ఏర్పాటు చేసి ఈ కార్యక్రమాన్ని ప్రజలు వీక్షించేవి ధంగా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పసుపులేటి వెంకటే ష్, వెంకటేష్‌నాయుడు, ముత్తునూరి వెంకటేష్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



మన్‌కీబాత్ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న బిజెపి నాయకులు

# ఇంటి వద్దకే ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ

## - ఎంపిడిఓ బివి.రమణ

శింగనమల, జూన్ 30 ప్రభాతవార్త

నేడు సోమవారం మండల వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ ప్రతి లబ్దిదారుని ఇంటి వద్దకు వచ్చి అందజేస్తారని ఎంపిడిఓ బివి.రమణ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని రామస్వామి దేవాలయంలో పింఛన్ల పంపిణీపై లబ్దిదారులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచు నాగమునెమ్మ, వైస్ ఎంపిపి విజయ, ఎంపిడిఓ బివి.రమణ, టిడిపి నాయకులు సి.వెంకటేష్, మాసుల్ చంద్ర మోహన్, నాగముని, వెంకటనారాయణ, అక్బర్, కాయల ఆదినారాయణ, జడేజా, పంచాయితీ కార్యదర్శి ఓబిరెడ్డి, పింఛన్ లబ్దిదారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపిడిఓ బివి.రమణ

# నేడు పింఛన్ల పండుగ

## - టిడిపి జిల్లా అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి

శింగనమల, జూన్ 30 ప్రభాతవార్త

నేడు మండల వ్యాప్తంగా పింఛన్ల పండుగ జరుగుతున్నట్లు టిడిపి జిల్లా అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని గుమ్మేపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో సర్పంచు దేగల లలితమ్మతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఎన్‌డిఏ కూటమి హామీ మేరకు టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్ వృద్దులకు, వికలాంగులకు రూ.4వేలు పెన్షన్‌ను మంజూరు చేస్తూ దీనికి అదనంగా ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించిన 3వేలు కలిపి మొత్తం 7వేలు అందజేస్తారన్నారు. పెన్షన్ కార్యక్రమాన్ని పండుగలా జరుపుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శిలు రఫీ, నాగరాజు, టిడిపి నాయకులు చిట్టి, కంబగిరి, రంగయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.